ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 73

విజయవాడ, సెప్టెంబరు 13, 1975 శనివారం

6 పేజీలు
25 పైసలు

121888

బాలాజీ హుండీకి 80 వేలు సమర్పణ

తిరుపతి, సెప్టెంబరు 12— కేరళ రాష్ట్రానికి చెందిన భక్తుడొకరు నిన్న తిరుపతి వెంకటేశ్వర స్వామి హుండీకి మూడేసి నూరు రూపాయల నోట్లు గల ఎనిమిది కట్టలను సమర్పించారు. వీటి విలువ 80 వేల రూపాయలు.

పూర్తిగా ఉచితం!

త్రిపర్ణ ముఖచిత్రంతో అందముగా ముద్రింపబడిన "శాంతి మార్గము" అనే పుస్తకం మీకు ఉచితంగా కావాలనుకొంటే (పోస్టు ఖర్చులుకూడా మావే) మీ చిరునామా మాకు తెల్పండి. వెంటనే ఉచితంగా అందమైన పుస్తకం పంపబడుతుంది.

ఫార్‌కార్నర్స్, పోస్టు బాక్సు 315, విజయవాడ-2.
FAR CORNERS.

దేశంలో సత్వర ఆర్థికాభివృద్ధికి అనుకూల వాతావరణం



శుక్రవారం విజయవాడ వద్ద పరవళ్ళు త్రొక్కుతున్న కృష్ణానది దృశ్యం

రిజర్వు బ్యాంకు నివేదికలో వివరణ

ప్రభుత్వ చర్యల ఫలితంగా ధరల పెరుగుదల రేటు తగ్గినట్టువెల్లడి

బొంబాయి, సెప్టెంబరు 12— దేశంలో త్వరిత గతిని ఆర్థికాభివృద్ధి సాధించడానికి అనువైన రంగం సిద్ధమైంది. దేశ ఆర్థికాభివృద్ధి పెరుగుదల 1974-75 రెండు శాతం కాగా, 1975-76 లో అదుపుంచి అదు శాతం వుంటుందని ఆశిస్తున్నారు.

ధరల నిలకడ కారణంగా ఈ అభివృద్ధి అవకాశాలు కల్పిస్తున్నట్టు 1974-75 సంవత్సరానికి రిజర్వు బ్యాంకు నిన్న విడుదల చేసిన వార్షిక నివేదికలో తెలిపారు.

ఉత్పత్తి, అవసరాల మధ్య సమతూకం పునరుద్ధరణ, 1974-75 ఆర్థిక పరిస్థితిలోని కీలకమైన అంశంపై ఆధారపడింది.

సాధారణ పరిస్థితి సాధించడానికి చేసే కృషివల్ల 1975-76 సంవత్సరంలో ఆర్థికాభివృద్ధి అవకాశాలు ప్రస్ఫుటంగా వున్నాయి.

అత్యయికస్థితి, నూతన ఆర్థిక కార్యక్రమం సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు ఒక కొత్తదారి చూపాయి.

అధికోత్పత్తి రేటును సాధించడానికి పారిశ్రామిక రంగాన్ని సమాయత్తం చేశారు. పెక్కు రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి పరిస్థితి మెరుగుకావడంలో, రవాణాకు సంబంధించిన అవరోధాలు తొలగిపోయాయి.

1975-76 వార్షిక ప్రణాళికా పెట్టుబడులు 28 శాతం పెంచారు.

ఋణాల చెల్లింపులపై మారటోరియం, భూసంస్కరణలు సమర్థంగా అమలు జరపడం, వ్యవసాయ కార్మికుల పరిస్థితులను మెరుగు పరచడం వంటి చర్యలు ప్రవేశపెట్టడం వల్ల అధిక వ్యవసాయోత్పత్తి కూడా సాధ్యమని నివేదికలో పేర్కొన్నారు.

ప్రొక్యూర్‌మెంట్ కార్యక్రమాలు, 75-76 లో ఆహారధాన్యాల దిగుమతి పథకాల కారణంగా, అత్యయిక స్థితి ప్రకటించిననాటినుంచి సాధించిన ధరల నిలకడ కొనసాగే అవకాశాలు కూడా వున్నాయి.

ఎగుమతుల అభివృద్ధి 8 నుంచి 10 శాతం సాధించడానికి ప్రత్యేక చర్యలు అవసరమని నివేదికలో తెలిపారు.

విదేశీ సహాయం అవకాశాలు కూడా బాగా వున్నట్టు నివేదికలో సూచించారు. ఇండియా సహాయక దేశాల వాగ్దానాలు 177.50 కోట్ల డాలర్లు అయ్యాయి.

1974-75 ధరల పెరుగుదలను తగ్గించడం సాధ్యమైనదని, గత జూన్ 28 నుంచి జులై 19 లోగా టోకు ధరలు ఒక శాతం పడిపోయాయని కూడా రిజర్వు బ్యాంకు నివేదికలో పేర్కొన్నారు.

అక్రమ విల్లలు, స్మగ్లింగ్‌కు వ్యతిరేకంగా తీసుకున్న చర్యలు, కచ్చితమైన ఆర్థిక విధానాలవల్ల ఇది సాధ్యమైనట్టు కూడా నివేదిక పేర్కొంది.

1973-74 లో టోకు ధరల సూచిలో 25 శాతం పెరుగుదలకు భిన్నంగా, ఈ ఏడాది వస్తువుల సగటు ధరల పెరుగుదల 17 శాతం మాత్రమేననికూడా నివేదికలో తెలిపారు.

1972-73 లో జాతీయాదాయం 0.9 శాతం తగ్గగా, 73-74 లో అది 3.1 శాతం పెరిగిందని నివేదికలో తెలిపారు.

పాట్నాకు ఇంకా వరద ప్రమాదం

గంగానది ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నట్టు వార్త

పాట్నా, సెప్టెంబరు 12— పాట్నా నగరం సమీపంలో గంగానది వరద మట్టం ప్రమాదస్థాయి కంటె 37 సెంటీ మీటర్లు హెచ్చుగానే వున్నా, అధికారులు గైకొన్న చర్యల ఫలితంగా మరోసారి నగరం వరదబెడ్డినితే ప్రమాదం ప్రస్తుతానికి తప్పింది.

వరద మట్టం ఒకవంక క్రమంగా పెరుగుతున్నా నది గట్టును బలపరచే కార్యక్రమం అహోరాత్రులు జరుగుతూ సాగుతున్నది.

ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ మిశ్రా నిన్న విలేకరులతో ప్రసంగిస్తూ గట్టు దుర్బలంగా వున్నిదని భావించిన చోటల్లా దానిని పటిష్టం చేయడం జరుగుతున్నదని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రసంగిస్తూ ఒక స్థాయి వరద తిరిగి వచ్చినా తట్టుకొనడానికై ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసిందని అన్నారు.

ఈలోగా నగరంలోని పల్లపు ప్రాంతాలలో నిలచిపోయిన నీటిని తోడివేయడం జరుగుతున్నది.

రాష్ట్రంలో సాధారణ పరిస్థితి క్రమంగా నెలకొంటున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

"పత్రికలపై ఆంక్షల సడలింపుకు సిద్ధమే"

ఎడిటర్ల సలహా సంఘం సమావేశంలో కేంద్ర సమాచార మంత్రి శ్రీ శుక్లా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12— పత్రికల వ్యవస్థలో మార్పు సమస్యపై ఎడిటర్లు, వర్కింగ్ జర్నలిస్టులతో సంప్రతించిన తరువాతనే నిర్ణయాలు జరుగుతాయని కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నిన్న ప్రకటించాడు.

ఎడిటర్ల కేంద్ర సలహా సంఘం ప్రథమ సమావేశంలో మాట్లాడుతూ అలా అన్నాడు.

అత్యయిక పరిస్థితి ప్రకటించినప్పటి నుంచి నిగ్రహం ప్రదర్శిస్తూ, స్వయంగా క్రమశిక్షణా పథంలో వ్యవహరిస్తున్నందుకు పత్రికలను ఆయన కొనియాడాడు.

పత్రికలపై సెన్సార్‌షిప్ విధించడం బాధలో గైకొన్న అనివార్యమైన చర్య అని శ్రీ శుక్లా అన్నాడు.

సెన్సార్‌షిప్ తాత్కాలిక చర్య మాత్రమేనని, అత్యయిక పరిస్థితిని తొలగించిన వెంటనే సెన్సార్‌షిప్ కూడా రద్దు అవుతుందని స్పష్టం చేశాడు.

పాత పద్ధతులు, వాతావరణాన్ని తొలగించి వర్తమాన అవసరాలకు అభ్యుదాయక పథంలో అనుకూలమైన వాతావరణాన్ని దేశంలో సృష్టించడం ప్రభుత్వానికి కష్టమైన సమస్య అని, పత్రికల మద్దతుతో ఈ లక్ష్యం సాధింపవచ్చునని ఆయన అన్నాడు.

పత్రికల అభ్యుదయమైన సహకారం భవిష్యత్తులో కూడా లభించగలదన్న ఆశాభావాన్ని శ్రీ శుక్లా వ్యక్తం చేశాడు.

జర్నలిస్టులు, ఎడిటర్లు చేసిన వాగ్దానాలను పురస్కరించుకుని ప్రీ సెన్సార్‌షిప్‌ను ఉపసంహరించడానికి కూడ అంగీకరించినట్టు కూడా కేంద్ర అంక్షలను సడలించడానికి మంత్రి ప్రకటించాడు.

నైతిక సూత్రాలను స్వయంగా పత్రికలు పాటించుతున్నందుకు సంతోషంగా వుందని శ్రీ శుక్లా అన్నాడు.

విశాఖలో ఆదాయం పన్ను అధికారుల దాడి

పెద్ద మొత్తంలో ప్రోనోట్లు, నగదు పట్టివేత

విశాఖపట్నం, సెప్టెంబర్ 12— ఈ నెల పదవ తేదీన తెల్లవారుజామున అయిదుగురు వడ్డీ వ్యాపారులు ఇళ్ళపై ఆదాయం పన్ను అధికారులు జరిపిన ఆకస్మిక దాడులలో అయిదు లక్షల రూపాయల విలువైన అభ్యంతరకర పత్రాలు, లెక్కలేని ప్రోనోట్లు దొరికాయి.

ఇవికాక, ఒక వడ్డీ వ్యాపారి ఇంటిలో 95 వేల రూపాయల నగదును అధికారులు పట్టుకున్నారు. అయిదు గృహాలలోను కలిపి బంగారం, అభరణాలు లక్షన్నర రూపాయల విలువగలవి పట్టుబడినట్టు కూడా విశాఖపట్టణం రేంజి ఆదాయం పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనరు తెలియజేశారు.

ఈ వడ్డీ వ్యాపారులకు సంబంధించిన ఇంకా ఇతర గుప్తమైన లావాదేవీల గురించి పరిశోధన జరుగుతున్నట్టు తెలియజేశారు.

శ్రీ జైనుఖ్ లాల్ హాథీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12—ప్రభుత్వ రంగంలో ఔషధాల ఉత్పత్తి సంస్థ అయిన ఐ. డి. పి. ఎల్. కు పార్ట్‌టైమ్ డైరెక్టరుగా శ్రీ జైనుఖ్ లాల్ హాథీని కేంద్ర ప్రభుత్వం నియమించింది.

హిందీలోకి 200 తెలుగు కథల అనువాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12— తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన పలువురు రచయితల 200 కథానికలను 60 వేల రూపాయల వ్యయంతో హిందీ భాషలోనికి అనువదించి, ప్రచురించే పథకాన్ని దక్షిణ భారత హిందీ ప్రచారసభ, రాష్ట్ర శాఖ చేపట్టింది.

దీనికోసం గురజాడ మొదలుకొని ఆధునిక రచయితల కథానికలు ఎన్నిక చేసుకొన్నట్టు ప్రచారసభ కార్యదర్శి శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి నేడు "ఆంధ్రజ్యోతి" ప్రతినిధికి తెలియజేశారు.

25 కథానికలతో ఒక్కొక్క సంపుటం చొప్పున ఎనిమిది సంపుటాలు ప్రచురిస్తున్నట్టు, వీలునుబట్టి మరి రెండు సంపుటాలు పెంచే అవకాశం కూడా వుందని శ్రీ రాధాకృష్ణమూర్తి చెప్పారు.

ఎనిమిది కథానికా సంపుటాలలో రెండు ప్రత్యేకంగా స్త్రీల కథానికల కోసం కేటాయించారు.

ఎనిమిది కథా సంపుటాలను వచ్చే ఏడాది మార్చిలోగా న్యూఢిల్లీలో ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధీ ఆవిష్కరించగలరని, మొదటి సంపుటం దాదాపు పూర్తయిందని ఆయన తెలిపారు.

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ప్రచారసభ నిర్వహించిన "తెలుగు-తదితర భారతీయ భాషలు" అన్న సెమినార్ ఈ పథకానికి రూపం కల్పించినట్టు శ్రీ రాధాకృష్ణమూర్తి చెప్పారు.

కథానికా సంపుటాల ప్రచురణ అనంతరం తెలుగు భాషలోని అత్యుత్తమ నవలలు, నాటక, నాటికలు, తదితర ప్రక్రియలను హిందీలోనికి అనువదించే ప్రణాళిక కూడా ప్రచారసభ సిద్ధంచేసినట్టు ఆయన తెలియజేశారు.

గోడకూలి ముగ్గురిమృతి

నల్గొండ జిల్లా గ్రామంలో దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 12— నల్గొండ జిల్లా మునుకుమూతల గ్రామంలో పశువుల షెడ్డు ప్రహరీగోడ కూలగా అ షెడ్డులో నిద్రిస్తున్న ముగ్గురు మరణించారు.

ఈ దుర్ఘటన వినాయక చవితి రోజున జరిగినట్టు నేడిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

చాట్ల నర్సమ్మ నివసిస్తున్న గుడిసె వానలవల్ల కూలిపోయేందుకు సిద్ధంగా వుంది. అందువల్ల తన ఇద్దరు కుమార్తెలతో సురక్షితమని భావించిన పొరుగు ఇంటికి తలదాచుకొనేందుకు పోయింది. అయితే తెల్లవారుఝామున ప్రహరీగోడ కూలడంతో ముగ్గురు మరణించారు.

లోకంతీరు

"భూమిలో ఓచిన్నగదిలో నెలల తరబడి గడపడం ఓ పేలంపెట్రి అయిపోయిందట!"

"పెద్దగొప్పే, పాతికేండ్ల నుంచి నేను ఈ చిన్నగదిలో గడపడం లేదా?"

చేనేత కార్మికులకు కనీస వేతనాలపై త్వరలో ప్రకటన: మంత్రి శ్రీ అంజయ్య హామీ

కత్తి కల్లు త్రాగి ఇద్దరి మరణం

బెల్లాం, సెప్టెంబరు 12— కత్తి కల్లు త్రాగిన పర్యవసానంగా మొన్న రాత్రి ఇక్కడ ఇద్దరు వ్యక్తులు మరణించారు.

ఆ కల్లు అమ్మిన వ్యక్తిని, అతని వద్ద పనిచేసే ముగ్గుర్ని పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు.

ఆ కల్లు దుకాణం నుంచి సుమారు 270 కిలోల క్లోరల్ హైడ్రేట్‌ను పోలీసులు స్వాధీనపరచుకొన్నారు.

హైదరాబాద్, సెప్టెంబరు12— చేనేత కార్మికులకు రెండు రోజులలో కనీస వేతనాలను ప్రకటించనున్నట్టు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య, తెలంగాణా చేనేత కార్మికుల సమాఖ్యకు నేడు హామీ ఇచ్చారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ డి. వెంకటేశం నాయకత్వాన ప్రతినిధివర్గం ఒకటి శ్రీ అంజయ్యను కలుసుకుని, చేనేత కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలుపరచాలని కోరింది.

చేనేత కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలుపరచడానికి సంబంధించిన రాష్ట్ర స్థాయి స్టాండింగ్ కౌన్సిల్ ప్రథమ సమావేశం ఈ నెల 26న జరుగుతుందని శ్రీ వెంకటేశం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్‌లో నదులకు వరద

పెక్కు పట్టణాలలో రోడ్డు రవాణాకు అవరోధం

భోపాల్, సెప్టెంబర్ 12— భోపాల్, దాని పరిసరాలు, పశ్చిమ మధ్యప్రదేశ్‌లో మూడు రోజులు కుంభవృష్టి కురిసింది. పర్యవసానంగా నదులు పొంగి, భోపాల్, ఇండోరు తప్ప మిగతాపట్టణాలలో అన్ని వైపులా రోడ్డు రవాణాకు అవరోధం ఏర్పడింది.

అయితే రైళ్ళ రాకపోకలకు అటంకం ఏర్పడలేదు.

హుషంగాబాద్‌వద్ద నర్మదానది నీటి మట్టం ప్రమాదమట్టం 964 అడుగులకంటే రెండున్నర అడుగులు తక్కువగా వున్నదని ఇక్కడికి వార్తలు వచ్చాయి.

జులైలో 78 మంది గెజిటెడ్ ఉద్యోగులపై సి. బి ఐ చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12— గత జులై నెలలో కేంద్ర నేర నిరోధక శాఖ 103 మంది ఉద్యోగులపై కేసులను నమోదు చేసిందని, వీరిలో 78 మంది గెజిటెడ్ హోదావారిని ఇక్కడి అధికారి కంగా విడుదలైన ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

జూన్ నెలలో కూడా ఈ శాఖ 68మంది గెజిటెడ్ ఉద్యోగులపై కేసులు దాఖలు చేసింది.

రాష్ట్రంలో 90 లక్షల టన్నుల మేరకు ఆహారధాన్యాల ఉత్పత్తి

—మంత్రి శ్రీ చొక్కారావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12—1975-76లో రాష్ట్రంలో ఆహారధాన్యాలఉత్పత్తి 90 లక్షల టన్నుల స్థాయికి చేరగలదని వ్యవసాయ మంత్రి శ్రీ చొక్కారావు నేడు విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు.

దీనిలో బియ్యం ఉత్పత్తి 56.99 లక్షల టన్నులు ఉండగలదని ఆయన అన్నారు.

గత సంవత్సరం రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 86.69 లక్షల టన్నులున్నదనికూడా ఆయన పేర్కొన్నారు.

మధ్యంతరం పంటలు పండించడానికి వీలుగా నవంబరు ఒకటవ తేదీ నుంచి కాకుండా డిసెంబరు ఆఖరుకు పోచంపాడు కాల్వలను మూసివేస్తారని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం పోచంపాడు ఆయకట్టుక్రింద మధ్యంతరం పంటలక్రింద అధిక పలసాయాన్ని ఇచ్చే జొన్న, జవార్ పంటలను వేస్తారని కూడా ఆయన చెప్పారు.

కాలువ గట్టుల లోపల గోడల బాగు చేత పనులు కొనసాగడానికి వీలుగా ఈ సంవత్సరం డిసెంబరు ఆఖరులోనే కాలువలు మూసివేయవలసిందిగా ఉత్తర్వులు చేసినట్టు ఆయన ప్రకటించారు.

పోచంపాడు ఆయకట్టు ప్రాంతంలో కాలువల గోడల పని జరుగుతున్న తీరు మంత్రి శ్రీ చొక్కారావుకు తృప్తికలిగించలేదు.

డిసెంబరు ఆఖరు వరకు ఈ సంవత్సరం నీరు లభిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనాలని పంచాయతి సమితి ప్రెసిడెంట్స్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆయకట్టు ప్రాంతంలో ఏ గ్రామం ఏ పంటను పండించాలో కూడా కార్యక్రమాన్ని నిర్ణయిస్తున్నట్టు శ్రీ చొక్కారావు తెలియజేశారు.

పోచంపాడు ఆయకట్టు కింద ఎక్కువ భూమిని సాగుబడిలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని పెక్కు ప్రాంతాలలో ఈ సంవత్సరం వర్షాలు బాగానే పడినా కరీంనగరం జిల్లాలో చెరువులు ఇంకా నిండ లేదని అన్నారు.

రాబీ కాలంలో 30 కోట్ల మేరకు రైతులకు ఋణాలు

హైదరాబాద్, సెప్టెంబరు 12— కడచిన ఖరీఫ్ పంటకాలంలో ఆంధ్రప్రదేశ్ సహకార సెంట్రల్ బ్యాంకు రైతులకు 50 కోట్ల మేరకు ఋణాలను మంజూరు చేసినట్టు ఆ బ్యాంకు నిర్వాహక కమిటీ అధ్యక్షులు శ్రీ అక్కిరాజు రామదేవరావు నేడిక్కడ వెల్లడించారు.

ప్రస్తుత రాబీ కాలంలో 30 కోట్ల మేరకు తమ బ్యాంకు రైతులకు ఋణాలుగా ఇవ్వనున్నదని కూడా ఆయన వెల్లడించారు.

ఈ సంవత్సరాంతంలోగా తమ బ్యాంకు 100 కొత్త శాఖలను ప్రారంభించనున్నదని, ప్రతి గ్రామానికి 10 వేలు సబ్సిడీని అపెక్స్ బ్యాంకు లభ్యం చేస్తుందని ఆయన వివరించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం గ్రామీణ సహకార పరపతి సంఘాలు ఉన్నాయని, ఇవి పటిష్టంగా పనిచేసేటట్టు చూడడానికిగాను వాటిని 7 వేల సంఘాలుగా పునర్వ్యవస్థీకరించడం జరుగుతుందని ఆయన అన్నారు.

తమిళనాడు మంత్రి శ్రీ వి. ఆర్. నెడుంజెళియన్ సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన మాట్లాడుతూ, జిల్లా కేంద్రాలలో తమకు నిశ్చల ప్రదర్శనలు ఏర్పాటు చేసే తాము తోడ్పడగలమని వాగ్దానం చేసినట్టు మద్రాసు వార్త.

దళితవర్గాలకు ఇళ్లస్థలాల పంపిణీకి రు.10 కోట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12 — హరిజనులకు తదితర పేదకుటుంబాల తరగతుల కుటుంబాలకు ఇళ్ళస్థలాలను పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ఎదికోట్ల రూపాయలు కేటాయించాలని సంకల్పించింది.

ఇళ్ళస్థలాల పంపిణీ కార్యక్రమం త్వరితంగా అమలు జరపడానికి, భూమి స్వాధీన చట్టాన్ని మార్చడానికి నిశ్చయించినట్టు ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

హరిజన కాలనీలలో 25 శాతం గృహాలను పెనుకబడిన తరగతులవారికి కేటాయించడం జరుగుతుంది. 3500 రూపాయలు మించని ఆస్తి వున్నవారికి లేదా, నెలసరి ఆదాయం 100 రూపాయలు మించనివారికి ఉచితంగా ఇండ్లస్థలాలు ఇవ్వడం జరుగుతుంది. మాగాణిప్రాంతం అయితే మూడు సెంట్లు, పెట్ట ప్రాంతం అయితే అయిదు సెంట్లభూమి ఇవ్వడం జరుగుతుంది.

గత జూన్ నెలనాటికి 6.44 కోట్ల రూపాయలు వెచ్చించి 1,95,000 కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయడం జరిగింది. ప్రస్తుత సంవత్సరం ఇందుకుగాను రెండు కోట్ల 50 లక్షలు ప్రభుత్వం కేటాయించింది. ఈ మొత్తంతో సుమారు లక్ష కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు కేటాయించడం జరుగుతుంది.

రాష్ట్రంలో వున్న భూమిలేని కార్మికులకు ఇళ్ళ స్థలాలు కేటాయించడానికి 45.68 కోట్ల రూపాయలు అవసరం అని అంచనా వేయడం జరిగింది.

ప్రధాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం కింద రెండున్నర కోట్ల రూపాయలు ప్రత్యేకంగా మంజూరుచేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు ప్రకటనవల్ల తెలుస్తున్నది.

దేశంలో మందుల పరిశ్రమ పునర్వ్యవస్థీకరణ సమస్యపై కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీఅధ్యక్షుడుగా శ్రీహాథీ లోగడ పనిచేశారు.

మందులను కల్తీచేస్తే యావజ్జీవ ఖైదు

ఖట్మాండూ, సెప్టెంబర్ 12— నేపాల్‌లో మందులను కల్తీచేసే వ్యక్తులకు యావజ్జీవ జైలుశిక్ష విధించే అవకాశాన్ని కల్పిస్తూ నేపాల్ ప్రభుత్వం ఒక కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టింది.

గత ఆదివారంనాడు నేపాల్ రాజు అమోదముద్ర పొందిన "డ్రాపుమార్కెట్, సాంఘిక నేరాల చట్టం" ప్రకారం అక్రమ లాభార్జన, సరకులను దొంగతనంగా నిల్వచేయడం వంటి నేరాలకు ఏడాది నుంచి ఏడేళ్ళ వరకు జైలుశిక్ష విధింపుకు అవకాశం ఏర్పడింది.

కల్తీ మందులను అమ్మడం, నిర్లక్ష్యవశం, వాడకంవంటి చర్యలకు పాల్పడ్డవారికి యావజ్జీవ ఖైదు శిక్ష విధింపుకు కూడా ఈ చట్టం అవకాశం కల్పిస్తున్నది.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు డిసెంబరు వరకు లభించవా?

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 12— విద్యార్థులకు సిలబస్‌లోలేని పుస్తకాలు ప్రచురించిన తెలుగు అకాడమీ అవసరమైన పుస్తకాలను కొన్ని ఇంకా ప్రచురించలేదన్న అంశం వెలుగులోకి వచ్చింది.

ఇంటర్ మీడియెట్ మొదటిసంవత్సరంలో కావలసిన మొత్తం 29 టైటిల్స్‌లో 17 టైటిల్స్, రెండవ సంవత్సరంలోని 32 టైటిల్స్‌లో నాలు టైటిల్స్‌కు ముద్రణానుమతి కొలది రోజుల క్రితమే లభించినట్టు తెలుస్తున్నది.

గత జులైలో ప్రారంభమైన విద్యాసంవత్సరంలో ఇంతవరకు విద్యార్థులకు పుస్తకాలు లభించకపోవడంవల్ల వారి చదువుకు అర్థం లేకుండా పోతున్నది.

ప్రస్తుతం అచ్చుకు ఇచ్చిన పుస్తకాలు సెప్టెంబరులోకాని అచ్చు పూర్తి అయి డిసెంబరు మొదటివారంలో ఎంపిణీకి ఏర్పాట్లు చేసినట్టు తెలుస్తున్నది.

ఇంటర్ మొదటి సంవత్సరానికి కావలసిన జీవగణితం, ట్రిగ్నామెట్రీ, స్టాటిస్టిక్స్ జనరల్ లెక్కలు (ట్రిగ్నామెట్రీ కాల్కులస్) భౌతికశాస్త్రం రెండు భాగాలు, రసాయనికశాస్త్రం మొదటిభాగం, భౌతిక శాస్త్రం, రసాయనికశాస్త్రం ప్రయోగదీపికలు రెండు వృక్షశాస్త్రాల రెండవ భాగం, జంతుశాస్త్రం మొదటిభాగం ఎలిమెంట్స్ ఆఫ్ కామర్స్ మొదటిభాగం, బుక్ కీపింగ్.

అకౌంటెన్సీ రెండు భాగాలు, ఎకనామిక్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇండియా మొదటిభాగం, సివిక్స్ మొదటిభాగం, లాజిక్ మొదటి భాగం, జాగ్రఫీ ప్రాక్టికల్ మాన్యువల్, కెమిస్ట్రీ టీచర్స్ మాన్యువల్ మొదటి భాగం పుస్తకాలు అచ్చుకు ఇచ్చినట్టు తెలుస్తున్నది.

అదేవిధంగా రెండవ సంవత్సరానికి చెందిన భౌతిక శాస్త్రం మూడు నాలు భాగాలు, బుక్ కీపింగ్, అకౌంటెన్సీ మూడవభాగం సివిక్స్ మొదటి భాగం అచ్చుకు ఇచ్చారు.

పై పుస్తకాలు స్టాకులో లేవని తెలుగు అకాడమీ గ్రహించి ఇప్పుడు అచ్చుకు ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ఇటీవలె పదవీ బాధ్యతలు స్వీకరించిన డైరెక్టర్ శ్రీ వెంకటస్వామి ముద్రణాధిపతులను కొందరిని పిల్చి గతంలో అచ్చువేసినప్పే పేజీకి నాలు రూపాయల వంతున తగ్గించి పేరం చేసినట్టు తెలుస్తున్నది.

తెలుగు అకాడమి ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఏ రేటుతో అచ్చు వేయించారన్న విషయం దర్యాప్తులో తేలవలసిన విషయం.

డిగ్రీ తరగతి ప్రథమ సంవత్సర

(మిగతా 4 వ పేజీలో)

ఎరువుల ఫ్యాక్టరీలకు జపాన్ నుంచి ఋణం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12— ఘటిండా, పానిపట్‌లలో నెలకొల్పనున్న రెండు ఎరువుల ఫ్యాక్టరీలకు అవసరమైన విదేశీ మారక ద్రవ్యాన్ని సమకూర్చే నిమిత్తం జపాన్ భారత దేశానికి 31.41 కోట్ల రూపాయల మేరకు ఋణ సౌకర్యాన్ని కల్పించింది.

ఈ ఋణానికి సంబంధించిన ఒప్పందం పత్రాలను ఉభయదేశాల ప్రతినిధులు నేడు మార్పిడి చేసుకున్నారు.

ఈ ఫ్యాక్టరీల నిమిత్తం గత రెండేళ్ళలో కూడా జపాన్ ప్రత్యేక ఋణాలను మంజూరు చేసింది.

1975 సెప్టెంబర్ 13 శనివారం	1975 సెప్టెంబర్ 14 ఆదివారం
శ్రీ రాక్షస నామ సంవత్సర భాద్రపద శు॥ అష్టమి: వ॥ 9-44 జ్యేష్ఠ: ఉ॥ 6-37 వర్జ్యం: రా॥ 5.05 నుంచి	శ్రీ రాక్షస నామ సంవత్సర భాద్రపద శు॥ నవమి: రా॥ 9-11 మూ:ఉ॥ 6-42 శే.వ: ఉ॥6-41వరకు వ:సా:4-31 నుంచి 6-09 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ప్రధాని సూచన

ప్రజల ఆరోగ్యానికి మద్యపానం భంగకరం కనుక, దానిపై నిషేధాన్ని అమలు జరపడానికి ప్రభుత్వాలు కృషిచేయాలన్నది మన రాజ్యాంగం ఆదేశిక సూత్రాలలో ఒకటి. కాని, ఈ సూత్రం మన దేశంలో పూర్తిగా విఫలమైంది.

పశ్చిమ బెంగాల్‌వంటి రాష్ట్రాలు అసలు ఈ సూత్రాన్ని పాటించనేలేదు, మద్యనిషేధానికి యత్నించలేదు. పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు శాసనాలు చేశాయి. కాని, వాటిని అమలుచేయడంలో విఫలమైనాయి.

ఇందుకు ఒక ముఖ్య కారణం—ఇది ప్రధానంగా వ్యక్తుల అలవాటుకు సంబంధించిన సమస్య. ఈ దుర్వ్యసనానికి బానిసలై పోయినవారి మనస్సులలో పరివర్తన కలిగినప్పుడు తప్ప దీన్ని మాన్పించడం కేవలం శాసనాలవల్ల జరిగే పని కాదు.

అయితే, ఇది సాంఘిక సమస్య కూడా. మద్యపాన దుర్వ్యసనానికి సంఘంలోని అధిక సంఖ్యాకులు బానిసలై పోయినప్పుడు సంఘం ఆరోగ్యమే దెబ్బతింటుంది. జాతి నిర్వీర్యమైపోతుంది, నిస్తేజమైపోతుంది. మశూచికం, మలేరియా మొదలైన వ్యాధులను అరికట్టడానికి ప్రభుత్వాలు ఎలా ప్రయత్నిస్తాయో, అలాగే మద్యపాన వ్యసనం ఒక సాంఘిక సమస్యగా, జాతీయ రుగ్మతగా పరిణమించినప్పుడు దాన్ని అదుపుచేయడానికి ప్రభుత్వాలు ప్రయత్నించవలసి వుంటుంది.

మన దేశంలో మద్యనిషేధ శాసనాలు విఫలం కావడానికి మరొక ముఖ్య కారణం రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలుజరపడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించకపోవడం. గాంధీజీ ఆత్మశాంతి కన్నట్టు, శాసనాలు చేయడంతోనే అవి తృప్తిపడ్డాయి. వాటి అమలు విషయమై అవి నిజాయితీతో వ్యవహరించలేదు.

ఇందువల్ల మద్యనిషేధం అమలులో వున్న రాష్ట్రాలలో ఈ దుర్వ్యసనం తగ్గకపోగా పెరిగింది. మద్యనిషేధానికి ముందు కంటె, తర్వాత వ్యసనపరుల సంఖ్య కొన్నిరెట్లు పెరిగింది. దొంగసారా తయారీ, సరఫరా ఒక భారీపరిశ్రమ స్థాయికి వెళ్ళింది. చట్టాన్ని బాహాటంగా ఉల్లంఘించడం, మద్యనిషేధాన్ని అమలు జరపవలసిన పరిపాలనా యంత్రాంగంలోనే అవినీతి పెచ్చుమీరిపోవడం, అన్నివిధాలుగా అక్రమ ధనార్జన ఎక్కువ కావడం జరిగింది. ప్రభుత్వాలు ఒకవైపు మద్యనిషేధ శాఖల నిర్వహణకు అయ్యే వ్యయభారాన్ని, మరొకవైపు ఎక్సయిజ్ ఆదాయం నష్టాన్ని కూడా భరించవలసివచ్చింది. కనుకనే, పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు విసుగుపుట్టి ఈ నాటకానికి స్వస్తిచెప్పాయి. కొన్ని ప్రభుత్వాలు పాక్షికంగా నిబంధనలను సడలించాయి. తమిళనాడు ప్రభుత్వం మొదట మద్యనిషేధాన్ని రద్దుచేసి తిరిగి ప్రవేశపెట్టింది. ఇది అన్నాడి.ఎం.కె. పార్టి ప్రచారాన్ని తట్టుకొనడానికి గైకొన్న రాజకీయ చర్యతప్ప, చిత్తశుద్ధితో అమలుచేయాలని గైకొన్నట్టిదికాదని వేరే చెప్పనక్కరలేదు.

ఇప్పుడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తిరిగి మద్యనిషేధంపైకి ప్రజల దృష్టిని మళ్ళిస్తున్నారు. ఆచార్య వినోబా భావే జన్మదినోత్సవ సందర్భంలో మాట్లాడుతూ, మద్యనిషేధం విషయమై ఒక జాతీయోద్యమాన్ని నిర్వహించాలని ఆమె సూచించారు. శాసనాలవల్ల ప్రయోజనంలేదని తేలిపోయింది. శాసనాలు ప్రభుత్వాల ఆత్మసంతృప్తికి తప్ప మరెందుకు కొరగావు. కనుక, శాసన స్థాయిలో కాకుండా, ఒక ప్రచారోద్యమస్థాయిలో ఈ సంస్కరణను సాధించడానికి ప్రయత్నం జరగడం మంచిదే.

ప్రధాని సూచించినట్టు విద్యాసంస్థల, ఫ్యాక్టరీల సమీపంలో మద్యవిక్రయశాలలను నిషేధించడంవల్ల కూడా కొంత ప్రయోజనం వుండవచ్చు. అలాగే, వారంలో ఒకటి రెండు రోజులపాటు మద్య విక్రయాన్ని నిషేధించి, మద్యశాలలను మూసివేయించడంవల్ల కూడా ప్రయోజనం వుండవచ్చు. కాని, ఏ ఉద్యమం నడిపినా, ఏ ఆంక్షలను విధించినా చిత్తశుద్ధితో కృషి జరిగినప్పుడే ఫలితాలు సిద్ధిస్తాయి.

బానిసత్వానికి పరాకాష్ఠ

గ్వాలియర్, సెప్టెంబరు 12— ఇక్కడకు 40 కిలోమీటర్ల దూరానగల అరుణ్ గ్రామంలో ఒక జమీందార్ తన దగ్గర పనిచేసే వ్యక్తిని మరొక వ్యక్తికి నెలకు 65 రూపాయలు ఇచ్చి వర్తకానికి అమ్మివేశాడు. ఏజెంట్ కమిషన్ క్రింద నెలకు 35 రూపాయలు తీసుకొంటున్నాడు.

గ్వాలియర్ జిల్లా కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంట్ యు.ఎన్.బి. విలేకరితో చెప్పారు. సేవకునికి పాత జీతం 30 రూపాయలు ఇస్తున్నారని, మిగిలిన మొత్తాన్ని పాత యజమాని జేబులో వేసుకొంటున్నాడని చెప్పారు.

ఆ సేవకుని భార్య ఈ విషయాన్ని డి.సి.సి. ఆఫీసులో ఫిర్యాదు చేసిందని, అనంతరం అతను విడుదలైనాడని డి.సి.సి. ప్రెసిడెంట్ అన్నారు.

అర్యభటలో లోపం సరికాలేదట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12—అర్యభట లోని విద్యుత్ సప్లయి చేసే తీగలలో ఒక దానికి ఏర్పడిన లోపాన్ని సరిదిద్దడానికి చేసిన ప్రయత్నాలు ఫలప్రదం కానట్టు తెలుస్తున్నది.

అయితే, మిగిలిన సప్లయి లైన్స్, ఇతర విభాగాలు యథావిధిగా పనిచేస్తున్నాయి.

ఏప్రిల్ 19న ప్రయోగించిన అర్యభటలో 14 సప్లయి లైన్స్ వున్నాయి. ఉపగ్రహంలోని సప్లయి వనరుల నుంచి వచ్చిన 14 లైన్స్‌లో ఒక లైనులో లోపం వాటిల్లింది. అందువల్ల సంకల్పించిన మూడు శాస్త్రీయ ప్రయోగాలను ఆపివేయవలసి వచ్చింది.

కొత్త శాఖల ఏర్పాటుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం కృషి

శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా పదవీస్వీకారం చేసి స్వల్పకాలమే అయినా, గణనీయమైన మార్పులు తీసుకువచ్చారు.

నాలుగు దశాబ్దాలనుంచి శ్రీ అప్పారావుకు ఈ విశ్వవిద్యాలయంతో సెనెట్ సభ్యుడుగా, సిండికేట్ సభ్యుడుగా సంబంధబాంధవ్యాలు వున్నాయి. అంతేకాక, రెండుసార్లు తాత్కాలిక ఉపాధ్యక్షులుగా ఆయన వ్యవహరించారు.

ఆయనకు విశ్వవిద్యాలయానికి పేరుప్రఖ్యాతులు సంపాదించిపెట్టిన కీర్తిశేషులు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గురుతుల్యులు, మార్గదర్శకులు. శ్రీ అప్పారావు ఈ విషయం పదేపదే జ్ఞాపకం చేసుకుంటూ, వారిద్దరు దిద్దిన బరవడులలోనే విశ్వవిద్యాలయ పరిపాలన సాగిస్తున్నారు.

వచ్చేజనవరిలో విశ్వవిద్యాలయం శ్రీ అప్పారావు అధ్వర్యంలోనే స్వర్ణోత్సవం చేసుకొంటున్నది. అదే సమయంలో ఆలిండియా సైన్స్ కాన్ఫరెన్స్ జరుగుతుంది. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

శ్రీ అప్పారావు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వున్న మూడు మెడికల్ కాలేజీల స్థాయిని పెంచాలన్న ఉద్దేశంతో మెడికల్ కమిషన్ డాక్టర్ కె.ఎన్. రావు అధ్యక్షతన, భారతదేశంలో ప్రముఖులైన డాక్టర్లతో ఏర్పాటుచేశారు. ఈ మధ్యనే ఈ కమిషన్ సభ్యులు విశాఖపట్నం ఆంధ్రమెడికల్ కాలేజి, కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజి, గుంటూరు మెడికల్ కాలేజీలను సందర్శించి వాటికి కావలసిన సదుపాయాలు, మార్పులు పరిశీలించారు. వీరు కొద్ది కాలంలో నివేదిక సమర్పిస్తారు.

రెండవ ప్రపంచసంగ్రామ కాలంలో శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి "మెరైన్ ఇంజినీరింగ్", "షిప్ బిల్డింగ్ ఇంజినీరింగ్" శాఖలను విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయడానికి కృషి చేశారు. అప్పటిలో సింధియా షిప్ బిల్డింగ్ యార్డు సహకారంతో ఎంతో దూరదృష్టితో నౌకాయానానికి కావలసిన హంగులన్ని ఏర్పాటుచేయాలనుకున్నారు డాక్టర్ రెడ్డి. అప్పటి ఛాన్సలర్—గవర్నర్, ప్రభుత్వ సలహాదార్లు ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు. అయితే, ఈ కృషికి పురిటిలోనే సంధి కొట్టింది.

కాగా, శ్రీ అప్పారావు ఇప్పుడు మెరైన్ ఇంజినీరింగ్ శాఖను పునరుజ్జీవింపచేసే కృషి చేస్తున్నారు. కాకినాడలో ఏర్పడుతున్న బోటు బిల్డింగు యార్డులోను, ఇక్కడ హిందుస్తాన్ షిప్ యార్డులోను విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రయినింగ్ అవకాశాలున్నాయి.

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేయడానికి సుముఖంగా వుంది.

అంతర్జాతీయ ప్రఖ్యాతివహించిన కెప్టెన్ కె. పార్థసారథి మెరైన్ ఇంజనీరింగ్ పీఠం ఈ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేయడానికి ప్రయత్నించి, కొన్ని కారణాలవల్ల ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అయినా, ఇప్పుడు శ్రీఅప్పారావు కృషి, దృఢ సంకల్పం ఫలించే సూచనలు కనబడుతున్నాయి.

ఈ విద్యా సంవత్సరంలో పద్నాలుగు కొత్త కాలేజీలు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధింపబడ్డాయి.

వందమంది అసోసియేట్ లెక్చరర్స్ సుమారు అధ్యాపకులుగా నియమించడం జరిగింది.

మన విశ్వవిద్యాలయాలు

విశ్వవిద్యాలయానికి గౌరవ న్యాయ సలహాదారుగా, సిండికేట్ సభ్యుడుగా, తాత్కాలిక ఉపాధ్యక్షుడుగా కృషిచేసిన కీర్తిశేషులు డాక్టర్ లక్కరాజు సుబ్బారావు చిత్రపటాన్ని మాజీ ప్రొఫెసర్ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి మొన్ననే ఆవిష్కరించారు.

విద్యారంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులను అవగాహన చేసుకొని, విద్యాబోధనలో వినూత్న పద్ధతులను అలవరచుకోవాలని శ్రీ అప్పారావు అభిప్రాయపడుతూ, ఈ కృషి విశ్వవిద్యాలయంలో ప్రారంభించడానికి తగు చర్యలను తీసుకుంటున్నారు. ఇక యూనివర్శిటీ విద్యా సౌకర్యాలు సమాజంలో అన్ని వర్గాలకు కల్పించారు. "కరస్పాండెన్స్ కోర్సు" ప్రారంభించడంవల్ల విద్యార్థులకు ప్రయోజనంగా పరీక్షలకు కూర్చోనివ్వడంవల్ల ఈ ధ్యేయం కొంత వరకు నిర్దిష్టమైంది.

ఈ సంవత్సరం విస్తృతంగా పనిచేసే పథకాలను విద్యాశాఖను ప్రారంభించడం జరిగింది. మహిళాకార్మికులకు ప్రత్యేకంగా కోర్సులు నిర్వహించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

గుంటూరులో పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాన్ని విశ్వవిద్యాలయంగా రూపొందించాలనే శ్రీఅప్పారావు చాలా కృషి చేశారు. అయితే, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ సహకరించక పోవడంతో ఈ ప్రయత్నం విఫలమైనది. గుంటూరు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్‌లో రిసెర్చి కోర్సులు కాని, విశ్వ విద్యాలయానికి కావలసిన ఇతర హంగులు కాని లేవనేమిషతో యు.జి.సి. ఒప్పుకోలేదని తెలుస్తున్నది.

శ్రీ అప్పారావు గుంటూరు పి.జి. సెంటర్‌కు కావలసిన భవనాల నిర్మాణానికి అవసరమైన దనాన్ని ప్రభుత్వం పద్దునుంచి సేకరించి, భవన నిర్మాణం పూర్తి చేస్తున్నారు. నూజివీడులోను, శ్రీకాకుళంలోను పి.జి. సెంటర్లు స్థాపించడానికి కృషిచేసి, యు.జి.సి. నుంచి అనుమతిని సంపాదించారు. అయితే, ఆఖరి దశలో యు.జి.సి. వారు తాము ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకున్నారు.

ఈ సంవత్సరం జరిగిన స్నాతకోత్సవంలో మహా పండితులకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్, డాక్టరు ఆఫ్ లాస్, "కళాప్రపూర్ణ" గౌరవ బిరుదులను ప్రదానం చేశారు.

ఇదివరలో "కళాప్రపూర్ణ" బిరుదు ప్రదానం చేస్తామంటే నిరాకరించిన ప్రఖ్యాతకవి శ్రీదేవుల వల్ల కృష్ణశాస్త్రి ఈ ఏడు ఆ బిరుదును స్వీకరించారంటే, శ్రీ అప్పారావు కృషివల్లనే.

శ్రీ అప్పారావు వైస్-ఛాన్సలర్ అయిన తరువాత కొన్ని లోపాలను సరిదిద్దారు. యూనివర్శిటీ పాలనను సక్రమ మార్గంలో పెట్టడానికి ఆయన శాయశక్తులా కృషిచేస్తున్నారు. ఆయన కృషి ఫలించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం శ్రేయోభిలాషులందరు కోరుతున్నారు.

—"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి,
విశాఖపట్టణం.



ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిపాలనావిభాగం వున్న డాక్టర్ సి.ఆర్. రెడ్డి భవనాలు. భవన ప్రాంగణంలో ఆయన శిలావిగ్రహాన్ని ఫొటోలో చూడవచ్చు

విజయవాడ విశేషాలు

కొత్త పోలీసు సబ్‌డివిజన్

ఎనిమిది పోలీసు స్టేషన్లు, రెండు శాంతిభద్రతల సర్కిల్స్, ఒక క్రైం సర్కిల్, ఒక ట్రాఫిక్ సర్కిల్ వుండి ఒక డి.ఎస్.పి. పర్యవేక్షణలో ఒకే సబ్‌డివిజన్‌గా వున్న విజయవాడ పట్టణం త్వరలో రెండు సబ్‌డివిజన్లుగా మారబోతున్నది. తూర్పు డివిజన్ ఒక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో, పశ్చిమ సబ్‌డివిజన్ మరొక డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ పర్యవేక్షణలో వుంటుంది. కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్ మార్గదర్శకత్వంలో వీరిద్దరు తమ విధులను నిర్వర్తిస్తారు.

విజయవాడ పట్టణంలో జనాభాలోపాలు పెరిగిపోయిన సమస్యలున్నట్లే, నేరాల దృష్ట్యా ఇబ్బందులు ఏర్పాటు ఎంతైనా హర్షదాయకం. జనాభా విషయంగా చూస్తే విజయవాడ పట్టణం అయిదు లక్షల మందితో జంటనగరాలలో నాలుగవ చోట వుంటుంది. అక్కడ శాంతిభద్రతలకు ఇద్దరు ఎస్. పి. లు. నేర విభాగానికి ఇద్దరు ఎస్. పి. లు, ట్రాఫిక్‌కు ఒక ఎస్. పి; స్పెషల్ బ్రాంచికి ఒక ఎస్. పి. వున్నారు.

ఈ దృష్ట్యా చూసినపుడు ఇద్దరు డి. ఎస్. పి. లతోపాటు ఒక ఎస్.పి; ఇద్దరు క్రైం ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు అయినా విజయవాడకు అవసరం అనిపిస్తుంది. రెండు శాంతి భద్రతల సర్కిల్స్ ఇప్పుడు ఎలాగూ వున్నాయి. తూర్పు, పశ్చిమం పేర్లతో వున్న ఈ సర్కిల్స్ ఆధారంగానే కొత్త సబ్‌డివిజన్‌లను తూర్పు, పశ్చిమం అని ఏర్పాటు చేసినట్లు కనిపిస్తున్నది.

విజయవాడలో కడచిన సంవత్సరాలలో పోలీసు పెరిగిపోయిన నేరాల రిజిస్ట్రేషన్ సంఖ్యను బట్టి చూస్తే రెండు క్రైం సర్కిల్స్ అవశ్యకత తెలుస్తుంది. పనిభారం రీత్యా, అవరణరీత్యా కూడా ఇది నిమర్శనీయమైనదే.

రెండు క్రైం స్టేషన్లు ఏర్పాటుచేయడంతోపాటు, ఈ విధానాన్ని పూర్తిగా ఒక డి.ఎస్.పి. పర్యవేక్షణలో పెట్టడంవల్ల పరిపాలనా సౌలభ్యం కలుగుతుందని పిస్తుంది. ఒకే క్రైం ఇన్‌స్పెక్టరు వున్న స్థితిలోకూడా ఈ పద్ధతి అనుసరణీయమనిపిస్తుంది. ఎందువల్లనంటే ఒకే క్రైం ఇన్‌స్పెక్టరు ఇద్దరు ఉన్నతాధికారుల పేర్పాటు పర్యవేక్షణలో ఒకేసారి జవాబుదారి కావలసిన సంకట స్థితి తప్పిపోతుంది. శాంతి భద్రతల సమస్యదరి ఒక సంఘటన జరిగితే ఏ పూట కో, రోజుకో పరిష్కారం కాక, ఒక నేరం జరిగితే దాని ఆచూకీ తీసేం దుకు ఏకదృష్టిలో రోజుల తరబడి పని చేయవలసిన అగత్యాన్ని ఇక్కడ గమనంలో పెట్టుకోవాలి.

ఇంకొక కోణంలో చూసినా క్రైం, లా అండ్ ఆర్డరుగా సబ్‌డివిజన్‌ల ఏర్పాటుచేయడం సౌకర్యమేమో అనిపిస్తుంది. తూర్పు, పశ్చిమంగా పోల్కొంటూ పట్టణాన్ని రెండు సబ్-డివిజన్‌లుగా ఏర్పాటు చేసినందువల్ల ఆచరణలో అనేక ఇబ్బందులు ఏర్పడుతాయి. ఉదాహరణకు ఒకచోట పొద్దునుంచి గాంధీ సెంటరానికి ఒక ఊరేగింపు జరపాలి. అప్పుడు ఇద్దరు డి.ఎస్.పి.ల మధ్య అనుమతి పొందాలి. ఇద్దరు వేర్వేరు బందోబస్తు చర్యలు తీసుకోవాలి. రెండు విధానాలకు సమన్వయం వుండాలి. అలాకాక, ఒకే డి.ఎస్.పి. అధీనంలో మొత్తం పట్టణం శాంతి భద్రతలు వుంటేనపుడు ఈ సమస్య ఉత్పన్నం కాదు.

ఇకపోతే, ట్రాఫిక్ వాహనాలు పెరిగినంతగా, ట్రాఫిక్ సమస్యలు పెరిగినంతగా సిబ్బంది పెరగలేదు. సిటీ బస్సులు పెరిగాయి. ఆటోరిక్షాలు విపరీతంగా పెరిగాయి. రిక్షాలు ఇంకా పెరగబోతున్నాయి. చిన్నకార్లు, స్కూటర్లు పెరుగుతూనే వుంటాయి. కాని, అందుకు అనుగుణంగా ట్రాఫిక్ సిబ్బంది పెరగడం లేదు. పట్టణంలో ఇరుకైన రోడ్లు, జన సమ్మర్దం ఎక్కువైన దృష్ట్యా, ట్రాఫిక్ సిబ్బంది సమృద్ధిగా వుండేనేగాని, రాకపోకలకు రోడ్లు సుగమాయంగా వుండవు. ఎన్ని నిబంధనలు పెట్టినా, ఎంత శ్రద్ధ వున్నా, వాటి అమలుకు తగినంత యంత్రాంగం వుండాలి కదా!

—బి. వి. ఆర్.

బందరు లేఖ

మంగినపూడి బీచ్

ఆంధ్రప్రదేశ్‌లో మొదటి రేటు బీచ్‌గా రూపొందుతూ పండుగ పండుగకు యాత్రికులను ఆకర్షిస్తున్నది మంగినపూడి బీచ్. మంగినపూడి కృష్ణాజిల్లాకు ముఖ్య పట్టణమైన బందరుకు ఆరు మైళ్ళలో సముద్రతీరంలో వున్నది.

1970 నుంచి వరుసగా కృష్ణాజిల్లా కలెక్టర్లు, జిల్లా సమాచారశాఖాధికారులు, రోస్టు, భవనాల శాఖాధికారులు ఈ బీచ్‌ను సుందరంగా రూపొందించడానికి విశేషంగా కృషి చేస్తున్నారు.

మంగినపూడి బీచ్‌కి ఒక ప్రత్యేకత వున్నది. జనసందోహానికి దూరంగా ప్రకృతి రమణీయతలో యాత్రికుల హృదయాలను అది రంజింప చేస్తున్నది. సముద్రపు అంచున వెళ్ళి యాత్రికులు కూర్చోవడానికి పర్యాటక వసతులు ఏర్పాటయాయి. ముఖ్యంగా రాత్రి అంతా విద్యుద్దీపాలంకరణలో శోభాయమానంగా వుంటుంది.

యాత్రికులు సరాసరి సముద్రపు ఒడ్డుకు వెళ్ళడానికి బందరునుంచి సిటీబస్సులుకూడా వున్నాయి. యాత్రికులు అలసట తీర్చుకునేందుకు, మంచినీటి స్నానాలు చేయడానికి విశ్రాంతి భవనాన్ని నిర్మించారు.

ఈ బీచ్ చుందు చుందు మరింత సుందరంగా రూపొందడానికి ప్రభుత్వం పథకాన్ని రూపొందించినది. అయిదు వందల గజాల స్థలంలో విశ్రాంతి భవనాలను నిర్మించడానికి అనేక విధాల సహాయాలను అందచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది.

వచ్చే అయిదారు సంవత్సరాలలో ఈ బీచ్ భారత దేశంలోని అందమైన బీచ్‌గా రూపొందగలదు.

మంగినపూడి విహార స్థలమే కాక, పుణ్యస్థలిగా కూడా ప్రసిద్ధి పొందినది. మంగినపూడికి నాలుగు మైళ్ళలో చిలకలపూడిలోని పాండురంగస్వామిని దర్శించడానికి ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుంచి యాత్రికులు నిత్యం వస్తూంటారు. వీరందరు సముద్ర స్నానాలకు మంగినపూడికి వస్తారు. ముఖ్యంగా కార్తీక పౌర్ణమినాడు సుమారు రెండు లక్షల మంది జనం ఈ మంగినపూడి బీచ్‌లో స్నానాలు చేస్తారు.

ఇప్పుడు బీచ్‌లో శ్రీ వెంకటేశ్వరస్వామి, అలయాన్ని నిర్మిస్తున్నారు. రమణ భక్తులు "శ్రీ రమణ జ్యోతి" పేర ఆశ్రమాన్ని కూడా నిర్మించబోతున్నారు.

ఈ బీచ్ నిర్మాణంలో ఎక్కువగా కృషిచేసిన వారిలో కృష్ణాజిల్లా మాజీ కలెక్టరు శ్రీ కె.ఆర్. వేణుగోపాల్, రోస్టు, భవన శాఖాధికారి శ్రీ డి. రామారావు, జిల్లా సమాచార శాఖాధికారి శ్రీ వి. రామకృష్ణారావు ముఖ్యులు.

—"ఆంధ్రజ్యోతి" విలేకరి

ప్రజలను ప్రభావితం చేసిన మహావ్యక్తి ఆచార్య వినోబా

—81 వ జన్మదినోత్సవ సభలో ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12— మహా తత్త్వవేత్తగా, ఎందరో జీవితాలనో ప్రభావితం చేసిన మహావ్యక్తిగా, భూదాన ఉద్యమ సారథిగా ఆచార్య వినోబాభావేను ఆయన 81 వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రస్తుతిస్తూ పలువురు వ్యక్తులు నివాళులు అర్పించారు.

భూదాన రజతోత్సవాల సంఘం ఆధ్వర్యాన నిన్న సాయంత్రం శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో జరిగిన "వినోబా భావే" జన్మదినోత్సవసభకు రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ నరసారెడ్డి ప్రసంగిస్తూ, ఈనాటి మానవుడి ఆలోచనా విధానంలో మార్పు వచ్చి స్వంత లాభం కొంతమానుకున్నా నాడే ఆర్థిక సమానత సాధ్యపడుతుందన్నారు.

"ఈ ఆర్థిక అసమానతల సాధనకు తరాల అంతరాలు రూపుమాపడం జరగాలని ఆయన అన్నారు. తరాల అంతరాలు తొలిగిన నాడు రక్తపాత విప్లవం రాకతప్పదు. అందువల్ల వినోబా చెప్పిన చైతన్యవంతమైన శాంత విప్లవంలో చేరులు కలపాలని" ఆయన కోరారు.

శ్రీ ప్రభాకరజీ ప్రసంగిస్తూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సెప్టెంబరు 5 మొదలు ఆచార్యభావే జన్మదినం సెప్టెంబరు 11 వరకు ప్రభుత్వం "విద్యా వారోత్సవాలు" నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు.

వినోబా నేతృత్వంతో కొనసాగుతున్న శాంతియుత విప్లవం "భూదాన ఉద్యమానికి" ప్రభుత్వం అండదండలు ఎంతో అవసరమని శ్రీ ప్రభాకర్‌జీ అన్నారు.

మహిళాలోక యాత్ర కుమారి దేవీ భవాన్ రిధ్వాని సంవత్సరంక్రితం తాము సింహళదేశ యాత్ర జరిపినప్పటి అనుభవాలను వివరించారు.

శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ, భూదానోద్యమంలో ప్రజల త్యాగనిరతిని శ్రీ భావే పరీక్షకు పెట్టారన్నారు. శ్రీ లవణం తనకు శ్రీ వినోభాతో గల సన్నిహిత సంబంధాన్ని వివరించారు.

శ్రీ టి. హయగ్రీవాచారి కూడా ప్రసంగించారు.

తొలుత భూదాన రజతోత్సవాల సంఘం కార్యదర్శి శ్రీ సి. వి. చారి సభికులకు స్వాగతం పలికారు.

శ్రీ ఎం. ఎల్. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

టర్కీలో మృతుల సంఖ్య నాలుగువేలకు చేరిక

లైస్, సెప్టెంబరు 12— టర్కీలో గతశనివారం భూకంపంవల్ల చనిపోయిన వారి సంఖ్య నాలుగు వేలకు చేరినట్టు నిన్న ఇక్కడ పత్రికా వార్తలు తెలిపాయి. కనీసం నాలుగు వేల మంది చనిపోయినట్టు 'హ్రిరియట్' పత్రిక పేర్కొంది. అంతకుముందు 2,500 మంది చనిపోయినట్టు అంచనావేశారు.

అనధికార అంచనాల ప్రకారం గాయపడినవారు వేల సంఖ్యలో వున్నారని. 90 వేల మంది నిర్వాసితులైనట్టు తెలుస్తున్నది.

మృతదేహాలు వెతికి తీస్తున్న సైనిక బృందాలకు కొన్ని ఇళ్ళలో బంగారు నాణాలు దొరికాయి.

ఫ్రాన్సుచే త్వరలో భూగర్భ అణ్వస్త్ర ప్రయోగం

మునురోవా, ఫ్రెంచి పోలినేషియ, సెప్టెంబరు 12— వచ్చే కొలది వారాలలో ఫ్రాన్సు భూగర్భ అణ్వస్త్ర ప్రయోగాన్ని జరుపగలదని, ఆ తరువాత ఈ పరీక్షలు వరుసగా కొనసాగగలవని నిన్న ఇక్కడ వెల్లడించడం జరిగింది.

దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో వున్న ఈ దీవులలో భూగర్భ అణ్వస్త్ర ప్రయోగాలు జరపడానికి ఫ్రాన్సు ఒక ప్రత్యేక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసింది.

"దారిద్ర్యనిర్మూలన ఐదవ ప్రణాళిక లక్ష్యం": శ్రీ గుజ్రాల్ వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 12—అయిదవ ప్రణాళిక ముసాయిదాకుగల రెండు ప్రధాన లక్ష్యాలలో దారిద్ర్యం నిర్మూలన కలదని కేంద్ర ప్రణాళికా శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్ నిన్న ప్రకటించారు.

"అభివృద్ధి, సామాజిక న్యాయసాధనకు ప్రణాళికా ఎద్దుతులు" అన్న అంశంపై ఉస్మానియా యూనివర్శిటి నిర్వహించిన గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన ఇలా అన్నారు.

దారిద్ర్యం నిర్మూలన లక్ష్యానికి ఇది వరలో సాధించిన అభివృద్ధి రేటు కంటె అధికంగా సాధించడమేగాక ఆదాయం, వినియోగాలలో అసమానతలను తగ్గించడం కూడా ప్రధానమేనని శ్రీ గుజ్రాల్ ఉద్ఘాటించారు.

అయిదవ ప్రణాళిక ముసాయిదా ప్రధాన లక్ష్యాలలో పురోకటి క్రమగతంగా స్వావలంబన సాధించడమని ఆయన పేర్కొన్నారు.

స్వావలంబన సాధనలో ఇది వరకటి అనుభవాన్ని బట్టి కేవలం విదేశాల సహాయం, దిగుమతులపై ఆధారపడుతున్న పరిస్థితులలో అభివృద్ధి సాధించడం అన్నది ఎంత వ్యయంతో కూడుకున్నదో, ఎంత అనిశ్చితమైనదో తెలుస్తుందని కూడా కేంద్ర ప్రణాళికా శాఖ స్టేట్ మంత్రి అన్నారు.

అభివృద్ధిని వేగంగా సాధించాలన్న దృష్టితోనే గాక పంపిణీ న్యాయంగా, సక్రమంగా జరగాలన్న లక్ష్యంలో కూడా ఆర్థిక విధానాలు, సామాజికంగా అనుసరించతగు విధానాలను రూపొందించవలసిన అవసరం కలదని ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధి సాధన విధానాలను రూపొందించడంలో పేద ప్రజలకు న్యాయంజరిగే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీ గుజ్రాల్ ఉద్ఘాటించారు.

పెట్టుబడులు, ఉత్పత్తుల విషయంలో ప్రస్తుతం అమలు జరుగుతున్న విధానాలు సంపన్నుల ప్రయోజనాలను తీర్చడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్టు వున్నాయని వాటిని మార్చవలసిన అగత్యం కలదని ఆయన అన్నారు.

ముగ్గురు భారతీయ నావికుల దుర్మరణం

బీరూట్, సెప్టెంబరు 12— కాన్ మెకినాన్ అనే బ్రిటిష్ నౌక ఎడెన్ ప్రాంతంలో ఉండగా సంభవించిన అగ్నిప్రమాదం ఫలితంగా ముగ్గురు భారతీయ నావికులు చురజీంచినట్టు ఇరాక్ వార్తా సంస్థ వెల్లడించింది.

జనవాక్యం

తెలుగు అకాడమీ పుస్తకాలలో కుల ప్రస్తావన లోపాలు

హైదరాబాద్ తెలుగు అకాడమీవారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధన సహాయంతో ఇంటర్‌మీడియెట్, డిగ్రీ తరగతుల విద్యార్థులకు పాఠ్య గ్రంథాలను వ్రాయించి ప్రకటించి అందిస్తున్నారు. ఇదిసంతోషింపదగినదే. కాని, ఈ పాఠ్య గ్రంథాలలో ఎన్నో

'ఎన్నిక అనంతరం సవ్యాపసవ్యాల విచారణ ఆవశ్యకం కాదు'

ప్రధాని ఎన్నిక అప్పీలుపై సుప్రీమ్ కోర్టు విచారణలో శ్రీ ఎ. కె. సేన్ వాదన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11— ఎన్నికలు స్వేచ్ఛగా న్యాయంగా జరిగేట్లుగా చూడడానికి, ఎన్నిక అనంతరం సవ్యాపసవ్యాల పరీక్ష అవసరమైన పరతుకాదు అని ప్రధాని తరపు న్యాయవాది శ్రీ ఎ. కె. సేన్ నేడు సుప్రీమ్ కోర్టులో తమ వాదన కొనసాగిస్తూ అన్నారు.

ప్రజాస్వామ్యవ్యవస్థలో స్వేచ్ఛాయుతంగా న్యాయంగా ఎన్నికలు జరగడం ప్రధానమని, అందుచేత అదిరాజ్యాంగమౌలికలక్షణమని దాని ఉల్లంఘించినదనే వాదనతో ఎదుటి పక్షం వహించిన రాజ్యాంగం 81వ సవరణను సమర్థిస్తూ, ఎన్నికలచట్టంలోని వివిధ నిబంధనలు, ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగడానికి ప్రమాణాలను నిర్దేశించినవని, ఎన్నికల దరఖాస్తులకు వీలు లేకపోయినంత మాత్రాన ఎన్నికలు న్యాయంగా, స్వేచ్ఛగా జరిగేందుకు కట్టుదిట్టాలు లేవని వాదించడానికి వీలులేదని ఆయన అన్నారు.

ప్రధాని ఎన్నిక అప్పీలుపై సుప్రీమ్ కోర్టు విచారణలో నేడు న్యాయమూర్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ఎన్నికల ఫలితాలు వెలువడక ముందే అనీతికర పద్ధతులను నివారించేందుకు తగిన మార్గాలను కల్పిస్తే చాలునని, ఎన్నికల అనంతరం వాటిని పరిశీలించి తీరాలనిలేదని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి ఎన్నికను న్యాయస్థాన విచారణకు అతీతంగా చేసిన రాజ్యాంగ సవరణవల్ల రాజ్యాంగ నిర్మాణాధికారం గల సంస్థ వాస్తవాలను పరిశీలించి దాని ప్రాతిపదికపై, నిర్దిష్ట ప్రమాణాలకి అనుగుణంగా ఎన్నికనక్రమమేనని ప్రకటించడం మాత్రమే జరిగిందని శ్రీ సేన్ అన్నారు.

ఎన్నిక అనంతరం సవ్యాపసవ్యాల పరీక్షను తొలగించవచ్చునే వాదనను ప్రస్తావిస్తూ, న్యాయవంతమైన స్వేచ్ఛాయుతమైన ఎన్నికలనేవి ప్రజాస్వామ్య మౌలిక లక్షణమనే శ్రీ శాంతిభూషణ్ వాదానికి సమాధానమేమిటని చీఫ్ జస్టిస్ శ్రీ ఎ. ఎన్. రే ప్రశ్నించారు. స్వేచ్ఛాయుతం, న్యాయవంతమైన ఎన్నికలు రాజ్యాంగ మౌలిక లక్షణమే అయినా, ఎన్నిక అనంతరం విచారణ తప్పనిసరి కాదని, అనీతికర పద్ధతులను అప్పటి కప్పుడే నివారించడానికి తగిన యంత్రాంగం ఉంటే చాలునని మాత్రమే తాను చెబుతున్నానని శ్రీ సేన్ వివరించారు.

ఎన్నికల అనంతరం విచారణకు "నాగరిక" దేశాల రాజ్యాంగాలు వీలు కల్పించలేదా అని జస్టిస్ మాథ్యూ, కొన్ని వివాదాలు ఎన్నిక అనంతరం మాత్రమే లేవదీయడానికి వీలైనవి కావా అని జస్టిస్ ఖన్నా ప్రశ్నించారు.

ఎన్నిక అనంతరం విచారణ జరిపే యంత్రాంగం ఉండడం విజ్ఞాయుతమైన సముచితమైన పద్ధతి కావచ్చునని, అయితే న్యాయంగా ఎన్నికలు జరగడానికి అది తప్పనిసరా అనేదే ఇప్పుడు సమస్య అని శ్రీ సేన్ అన్నారు.

ఎన్నిక వివాదాలను అప్పటి కప్పుడు వెంటనే పరిష్కరించడం సాధ్యమా అన్న న్యాయమూర్తుల ప్రశ్నకు సమాధానమిస్తూ, తిరిగి పోలింగ్ జరపాలని ఎన్నికల కమిషన్ ఆదేశించిన సందర్భాలెన్నో ఇప్పటికే ఉన్నాయని శ్రీ సేన్ అన్నారు.

భారత దేశపు వ్యవస్థలో ఎన్నికల అనంతరం వివాదాలు పరిష్కారం పద్ధతి కీలకం అవశ్యకమని జస్టిస్ చంద్రాచూడ్ అన్నారు.

వివాదాన్ని అప్పటికప్పుడు వెంటనే పరిష్కరించడంవల్ల దీర్ఘకాల లిటిగేషన్ అవశ్యకత ఉండదని, దొంగసాక్ష్యాలు ఆధారంగా తప్పుడు కేసు బనాయించడానికి ఆస్కారం ఉండదని శ్రీ సేన్ అన్నారు.

అనీతికర పద్ధతుల ఆరోపణలను విచారించడానికి లెజిస్లేటర్ కోర్టు, ట్రిబ్యునల్, లేక ఎన్నికల కమిషన్. ఏదో ఒక యంత్రాంగం ఉండాలని జస్టిస్ మాథ్యూ. జస్టిస్ ఖన్నా అన్నారు. "అట్టి పరిస్థితులలో మాత్రమే సమస్య వెల్లడి కాగలదు" అని జస్టిస్ మాథ్యూ అన్నారు.

అట్టి యంత్రాంగం ఎన్నిక అనంతర విచారణకే కానవసరం లేదని, ఎన్నిక పరిశీలన వెలువడకముందే అనీతికర పద్ధతులను నివారించే పరిశీలన వచ్చినదని దేశీయవైద్య పరిశోధనా వ్యవహారాల కేంద్రమండలి డైరెక్టర్ శ్రీ ఏ. ఎన్. వి. రుయాప్ నిన్న వెల్లడించారు.

కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ఈ మండలిని దర్శించినప్పుడు డాక్టర్ రుయాప్ ఈ విషయం వెల్లడించారు.

మౌఖిక పరీక్షలు ప్రమోగించి పరిశీలించడం జరుగుతుందని, ఈ పద్ధతి ప్రస్తుతపు అల్లోపతి చికిత్సలకంటే శక్తివంతంగా పనిచేయగలదని తేలితే భారీఎత్తున వాటిని ఉత్పత్తిచేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

కుటుంబనియంత్రణకు మూలికలతో మాత్ర

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12— కుటుంబ నియంత్రణకుగాను మూలికలతో మాత్రను తయారు చేయడానికై జరుగుతున్న కృషి ఫలించే పరిస్థితి వచ్చినదని దేశీయవైద్య పరిశోధనా వ్యవహారాల కేంద్రమండలి డైరెక్టర్ శ్రీ ఏ. ఎన్. వి. రుయాప్ నిన్న వెల్లడించారు.

కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ఈ మండలిని దర్శించినప్పుడు డాక్టర్ రుయాప్ ఈ విషయం వెల్లడించారు.

మూలికల మాత్రను ప్రయోగించి పరిశీలించడం జరుగుతుందని, ఈ మాత్ర ప్రస్తుతపు అల్లోపతి చికిత్సలకంటే శక్తివంతంగా పనిచేయగలదని తేలితే భారీఎత్తున వాటిని ఉత్పత్తిచేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

విదేశీ సహాయం బిల్లుకు అమెరికా సెనేట్ ఆమోదం

వాషింగ్టన్, సెప్టెంబరు 12— 1977 మధ్యంతరం వరకు రెండేళ్ళపాటు విదేశాలకు 287.8 కోట్ల డాలర్లు సహాయం చేయడానికి నిర్దేశించిన బిల్లును అమెరికా సెనేట్ మొన్న ఆమోదించింది.

వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పౌష్టికాహారం, జనాభా ప్రణాళిక, ఆరోగ్యం, వైద్య తదితర కార్యక్రమాలకు ఈ నిధులను సహాయంగా ఇస్తారు.

కైరోలోని 'పాలస్తీనా వాణి' రేడియో స్టేషన్ మూసివేత

కైరో, సెప్టెంబరు 11— పాలస్తీనా విమోచనోద్యమ సంస్థ ఈజిప్ట్ బ్రాడ్‌కాస్టింగ్ యంత్రాంగాన్ని వినియోగించుకొంటూ కైరోలో నిర్వహిస్తున్న "పాలస్తీనావాణి" రేడియో స్టేషన్ మూసివేతకు ఈజిప్టు ప్రభుత్వం నేడు ఆదేశించింది.

సాదత్‌పై హత్యాప్రయత్నం హర్త నిజ.కొచట

కయిరో, సెప్టెంబర్ 11— ప్రెసిడెంట్ అన్వర్ సాదత్‌పై హత్యాప్రయత్నం జరిగినదంటూ వెలువడిన వార్త పూర్తిగా నిరాధారమైనదని. ఈ జి ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు.

ఈ వార్తను ప్రసారం చేసిన బాగ్దాద్ రేడియో మిస్రాసిండికేట్‌ది కాదని, పాలస్తీనా ప్రజల అభిమతాన్ని అది ప్రతిబింబిందని ఈ ప్రతినిధి వివరించారు.

తలపాగాలు ధరించడానికి లండన్ శిక్షులకు అనుమతి

లండన్, సెప్టెంబరు 12— బ్రిటన్‌లోని లేబరు పార్టీ ప్రభుత్వం దేశంలోని 15 లక్షల మంది సిఖ్‌ల జాతుల వారికి ఒక కొత్త సౌకర్యం కల్పించి, ఇచ్చితంగా ఆపేలు జరిగే శాసనాలతో వారికి పూర్తి హక్కులు, సమాన హక్కులు వాగ్దానం చేసింది.

ఈ కొత్త ప్రణాళిక ప్రకారం, పని చేసే చోటులో శిక్కులు తలపాగాలు, దారతియ మహిళలు, పాకిస్తానీ మహిళలు తిరెలు ధరించవచ్చు. కొన్ని సంస్థలు ప్రస్తుతం ఈ దుస్తులను నిషేధిస్తున్నాయి.

ఇంతకుపూర్వం ఆమోదించిన రెండు శాసనాలు జాతి వివక్షతను నిర్మూలించలేకపోయాయని, రంగునుబట్టి అసమానతలు దేశంలో ఇప్పటికీ వున్నాయని ప్రభుత్వం ఒప్పుకొన్నది.

ప్రభుత్వం తలపెట్టిన ఈ పనిపట్ల రంగు జాతులవారు హర్షం ప్రకటించారు. కాని, మితవాద రాజకీయవాదులు, గ్రూపులు ఆసుకొన్నట్టుగానే ఈ ప్రణాళికను వ్యతిరేకించాయి.

'ఆల్-ట్రా-రైట్ నేషనల్ ఫ్రంట్' సభ్యులని అంటున్న కొంతమంది మహిళల గుంపు నిన్న రాత్రి ఈ కొత్త ప్రణాళికను తయారుచేసిన హోంశాఖ మంత్రి శ్రీ రాయ్ జెంకిన్స్‌ను చుట్టుముట్టింది. తూర్పు లండన్‌లో ఒక ప్రదర్శన ఉద్దేశించి ఆయన ప్రసంగించినప్పుడు ఆయన మీదికి "పిండిబాంబులు" ఆ మహిళలు విసిరారు.

పిండి వున్న ఒక సంచి శ్రీ రాయ్ జెంకిన్స్ గుండెకు తగలగా ఆయన దాన్ని తీసుకుని, జనం బిగ్గరగా అరుస్తూ ఉండగా, తిరిగి విసిరి వేశారు. ఈ జాతి సంబంధాల ప్రణాళిక అంటే తమకు కోపంగా వున్నదని ఆ మహిళలు అన్నారు. "దేశద్రోహి" అని ఒక మహిళ శ్రీ జెంకిన్స్ పంక చూస్తూ అరిచింది.

వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఢిల్లీలో శంకుస్థాపన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 11— దక్షిణ ఢిల్లీలోని రామకృష్ణాపురంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి కేంద్ర మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడు శంకుస్థాపన జరిపారు.

ఈ దేవాలయాన్ని తిరుపతి దేవాలయం నమూనాలో నిర్మిస్తున్నారు.

ఢిల్లీలోని శ్రీ వెంకటేశ్వర సమాజం అధ్యక్షులు, సుప్రీమ్‌కోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ రాజగోపాలయ్యంగార్ వేద పాఠశాలను స్థాపించాలనికూడా సంకల్పించారు.

చలనచిత్ర సంస్థపై పోలీసుల దాడి

ఏలూరులో ముగ్గురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, సెప్టెంబర్ 11 — నిన్న స్థానిక తూర్పువీధిలో 'బోగస్' సంస్థగా పేర్కొనబడుతున్న 'శ్రీ మురళీధర్ మూవీస్'పై ఒకటవ పట్టణ పోలీసులు దాడిచేసి అధీనులోవున్న పరికరాలను స్వాధీనపరచుకొన్నారు.

సంస్థ నిర్మాతలుగా చెప్పబడుతున్న డాక్టరు పందవాని శ్రీరామచంద్రమూర్తి, డాక్టరు నాగవరపుప్రసాదరావు, శింహాద్రి సూర్యనారాయణలను పోలీసులు అరెస్టు చేసి బెయిలుమీద వదలిపెట్టారు.



హైదరాబాద్‌లో మొన్న బుధవారంనాడు జరిగిన ఉత్సవంలో ఎయిర్‌ఫోర్స్ అకాడమీకి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్ బహూకరించిన పతాకం, అకాడమీని, కేడెట్లను 'హాదోకింది భాగంలో చూడవచ్చు

హితేంద్ర దేశాయ్‌తో పాటు కాంగ్రెసులో పలువురి చేరిక

అహ్మదాబాద్, సెప్టెంబరు 12— కాంగ్రెస్ పార్టీలో చేరాలని శ్రీ హితేంద్ర దేశాయ్, మరికొందరు నాయకులు గైకొన్న నిర్ణయంపట్ల గుజరాత్ పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ మాధవ్‌సింగ్ సోలంకి హర్షం ప్రకటించారు.

హితేంద్రదేశాయ్ నిర్ణయం

అహ్మదాబాద్, సెప్టెంబరు 12— గుజరాత్ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రంలోని ప్రముఖ సంస్థా కాంగ్రెస్ నాయకులలో సహా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ నిన్న నిశ్చయించుకొన్నారు.

గుజరాత్ శాసనసభకు ఎన్నికలు ముగిసిన వెంటనే శ్రీ దేశాయ్ సంస్థా కాంగ్రెసుకు జూన్ 12 వ తేదీన రాజీనామా ఇచ్చారు.

ఆయన నిన్న ఉదయం ఢిల్లీ నుంచి రాగానే విలేకరులతో మాట్లాడుతూ స్వార్థంలో తానేమీ ఈ నిర్ణయం గైకొనలేదని, దేశంలో ఏర్పడిన నూతన పరిస్థితుల దృష్ట్యా మాత్రమే ఈ నిర్ణయం గైకొనినట్టు ఆయన వివరించారు.

సమర్థమైన నాయకత్వం రాష్ట్రానికి లభించాలని రాష్ట్ర ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారని, జాతి పురోగమనానికి ఎదురీదడం గుజరాత్ ప్రజలకు తెలివి తక్కువ తనం కాగలదని మాజీ శ్రీ హితేంద్ర దేశాయ్ అన్నారు.

ఇటీవల ఎన్నికల తరువాత సంస్థా కాంగ్రెసు "అనీతిపయం" అని ప్రకటించిన వర్గాలసంచిపద్ధతు జనతాప్రభుత్వం స్వీకరించేవరకూడా ఆయన ఆరోపించారు.

రెజిస్టేర్డ్ పార్టీ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో సంస్థా కాంగ్రెసు రద్దు అయిపోయిందని, సంస్థా కాంగ్రెసు లక్ష్యాలకు తిలోదకాలు ఇచ్చి పెక్కుసర్దుబాట్లు చేసి కొనవలసివచ్చిందని శ్రీ దేశాయ్ అన్నారు.

లైసెన్సులుపొందినా ఉత్పత్తి ప్రారంభించని చక్కెర మిల్లులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12— కొత్తగా అనుమతి లైసెన్సు ఇచ్చిన 103 చక్కెర కర్మాగారాలలో ఏ ఒక్కటీ కూడా ఇంకా ఉత్పత్తి ప్రారంభించలేదు. ఈ విషయం అధికారికంగా తెలిసింది.

ఈ కర్మాగారాలలో అధిక భాగం సహకార రంగంలో వున్నాయి. అయితే 1972-73 తర్వాత కడచిన మూడు చెరకు సీజన్‌లలో (అక్టోబరు- సెప్టెంబరు) వివిధ రాష్ట్రాలలో మరి 22 ఫ్యాక్టరీలు ప్రారంభింపబడినాయి. అనుమతి లభించిన 103 కర్మాగారాలు కాక ఇదిఅదనం.

ఈ కర్మాగారాలలో 37 పూర్తిగా యంత్రాలకోసం ఆర్డర్లు ఇచ్చివుండగా, మిగతా 66 ఇంకా ఆ పని చేయవలసి వుంది.

యంత్రాలకు ఆర్డర్లు ఇచ్చిన కర్మాగారాలు ఒక్కొక్కదానికి వగటున నాలుగునుంచి 6.5 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. ఇవి రోజుకు 1250 టన్నుల చెరకు అడగల శక్తికలవిగా వుంటాయి. ఇంకా యంత్రాలకు ఆర్డర్లు ఇవ్వవలసిన కర్మాగారాల సగటు వ్యయం 6.5 నుంచి ఏడు కోట్ల వరకు వుండవచ్చు.

తంతి, తపాలాశాఖ సిబ్బందికి ప్రత్యేక సహాయనిధి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11— పరదల వంటి ప్రకృతి వైపరీత్యాలవల్ల కష్టనష్టాలకు గురిఅయ్యే తమ సిబ్బంది సహాయార్థం తంతి తపాలాశాఖ ప్రత్యేక సహాయ నిధిని ఏర్పాటు చేసింది.

తంతి తపాలాశాఖ సంక్షేమనిధి నుంచి దీనికి లక్షరూపాయలు విరాళం ఇచ్చారు. తంతి, తపాలా బోర్డు మూడు లక్షలు మంజూరుచేసింది. సిబ్బంది సంఘాల విజ్ఞప్తిని పురస్కరించుకొని సిబ్బంది ఇచ్చే విరాళాలవల్ల ఐదారు లక్షల రూపాయలు సమకూరుతాయి.

కెనడా మంత్రి రాజీనామా

అట్టావా, సెప్టెంబరు 12— కెనడా ఆర్థిక మంత్రి జాన్ టర్నర్ సమర్పించిన రాజీనామాను ఆమోదించినట్టు కెనడా ప్రధాని ట్రూడో నిన్న ప్రకటించారు. పార్లమెంటు సభ్యత్వానికి కూడా రాజీనామా చేయనున్నట్టు టర్నర్ నిన్న ప్రకటించారు.

ఆర్యభట్ట ద్వారా గుండె ప్రకంపనల ప్రసారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11— 'ఆర్యభట్ట' ఉపగ్రహాన్ని వినియోగించి, శ్రీహరికోటనుంచి బెంగుళూరుకు "గుండె ప్రకంపనలను" (ఇ. సి. జి.) ప్రసారంచేసే ప్రయోగం జరిపారు.

ఈ ప్రయోగం గ్రామీణ ప్రజలకు వైద్య సహాయం కల్పించడంలో ఎంతో ఉపయోగపడగలదని నేడిక్కడ జరిగిన స్పేస్, ఎలక్ట్రానిక్స్, అణుశక్తి శాఖల సంప్రతింపుల సంఘం సమావేశంలో వెల్లడించారు.

సమావేశానికి ప్రధాని శ్రీమతి గాంధి అధ్యక్షత వహించారు.

ఇ. సి. జి. ప్రయోగాలు నిన్న, మొన్న నిర్వహించారు. ఆర్యభట్ట మరి రెండేళ్ళు ఉపయోగపడగలదని సభ్యులకు తెలుపడం జరిగింది.

ఎయిర్‌లైన్స్ యూనివర్శిటీ

హైదరాబాద్‌లో ఏర్పాటుకు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 11— లోగడ అనుకొన్నట్టుగా హైదరాబాదులో ఎయిర్ లైన్స్ యూనివర్శిటీని నెలకొల్పాలని ఇండియన్ ఎయిర్‌లైన్స్ తలపెట్టినట్టు సంస్థ చైర్మన్ ఎయిర్ వీస్ మార్షల్ పి. సి. లాల్ నేడిక్కడ ప్రకటించారు.

బేగంపేటలో ఇండియన్ ఎయిర్‌లైన్స్ కమర్షియల్ ట్రైనింగ్ కాలేజికి ప్రారంభోత్సవం జరుపుతూ ఆయన పై విషయం ప్రకటించారు.

1955 నుంచి బొంబాయిలో ఉన్న ఈ కాలేజిని ఇక్కడికి తరలించారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఎయిర్‌బస్‌లను ప్రవేశపెట్టబోతున్నట్టు తెలిపారు. ఈ తరహా విమానాలలో 278 మంది ప్రయాణీకులు పయనించవచ్చు. ఇవి 10 నుంచి 12 టన్నుల కార్గో సరుకులను రవాణా చేయగలవు.

గ్రామీణ బ్యాంకులకు ప్రపంచబ్యాంకి తోడ్పాటు

—కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటన

మద్రాసు, సెప్టెంబర్ 11— ఇంత కాలంగా నిర్లక్ష్యానికి గురిఅయిన గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు సహాయం చేసేందుకై వచ్చేనెల రెండవ తేదీనుంచి తొలి దశగా అయిదు గ్రామీణబ్యాంకుల కార్యకలాపాలు ప్రారంభంకానున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ప్రకటించారు.

పత్రికా ప్రతినిధులగోష్ఠిలో మాట్లాడుతూ, 1977 మార్చినాటికి 50 గ్రామీణ బ్యాంకులు ఏర్పాటు కాగలవని ఆయన అన్నారు.

ఒక్కొక్క బ్యాంకికి 100 శాఖలుంటాయి. ఒక్కొక్క బ్యాంకు కోటి మంది ప్రజలకు సేవచేస్తుంది.

గ్రామీణ బ్యాంకుల కార్యక్రమానికి ప్రపంచ బ్యాంకు మద్దతు ప్రకటించిందని, ఒక్కొక్క బ్యాంకుకు కోటి రూపాయల పెట్టుబడి అవసరమని. పెట్టుబడి రూపంలో సహాయం చేయడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించిందని ఆయన వివరించారు.

ప్రపంచ బ్యాంకి మాత్రమే కాక, విజయ్యా బ్యాంకులు, రాష్ట్ర ప్రభుత్వాలు, సహకార సంస్థలు పెట్టుబడి సహాయం చేయగలవని ఆయన అన్నారు.

ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టినట్టు పత్రికలలో వెలువడిన వార్తలు నిజంకావని ఆయన అన్నారు.

సహకార బ్యాంకులకు వీటికి మధ్య వైరుధ్యం లేదని. సహకార బ్యాంకులు దురదృష్టవశాత్తు పెద్దరైతులకు మాత్రమే సహాయం చేస్తున్నాయని ఆయన అన్నారు.

ప్రపంచ బ్యాంకులనుంచి భారత దేశానికి లభించే సహాయం లోగడ అనుకొన్న 35 కోట్ల డాలర్లకంటె మరొక 10 కోట్ల డాలర్లు అదనంగా లభించవచ్చునని ఆయన అన్నారు.

ఈ అదనపు సహాయాన్ని గ్రామీణ బ్యాంకులకు వ్యవసాయ, రవాణా రంగాలకు ప్రత్యేకించగలమని ఆయన అన్నారు.

అనుచిత చర్యలు జరిపిన విద్యార్థులపైకి సస్పెన్షనియాలాంత్ర

హైదరాబాదు, సెప్టెంబరు 12— ఇటీవల జరిగిన డిగ్రీ పరీక్షలలో కాపీలు కొట్టడంవంటి అనుచిత చర్యలకు పాల్పడిన విద్యార్థులు సమీపంలో జరుగుతున్న పరీక్షలకు హాజరు కాకుండాన్ని విధిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రజాసంబంధాల అధికారినిన్న ఒక ప్రకటన చేశారు.

బి. ఎ., బి. ఎస్‌సి., బి. కామ్. మొదటి పార్టు, రెండవ పార్టులకు జరిగిన పరీక్షల సందర్భంగా అనుచిత చర్యలకు పాల్పడిన సంఘటనలపై ఈ నెలాఖరులోగా దర్యాప్తు జరిపి, దర్యాప్తు ఫలితాలను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు అందజేయడం జరుగుతుందని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

శ్రీ జైనుఖ్‌లాల్ హాథీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12— మాజీ కేంద్ర పౌర్తిక మంత్రి శ్రీ జైనుఖ్‌లాల్ హాథీ ప్రభుత్వ రంగంలోని సంస్థగా వున్న భారతీయ ఔషధ సంస్థ చైర్మన్‌గా నియమితులైనారు.

మద్యపానం నివారణకు దేశవ్యాప్త ఉద్యమం

ఆచార్య భావే 81వ జన్మదినోత్సవ సభలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11— మద్యనిషేధంకోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభించవలసిందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు కోరారు.

ఆచార్య వినోబా భావే 81వ జన్మదినోత్సవం సందర్భంగా ఇక్కడి ఎర్రకోటపై జరిగిన సభలో ప్రసంగిస్తూ, దేశంలో మద్యనిషేధం లేకపోవడం పట్ల శ్రీ భావే తీవ్ర ఆందోళనచెందుతున్నారని శ్రీమతి గాంధి అన్నారు.

పరిస్థితి క్షీణించకముందే జాతీయోద్యమంద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని ప్రధాని చెప్పారు.

మద్యనిషేధచట్టాలు వున్న విషయాన్ని గుర్తుచేసి, అవి జయప్రదంగా అమలు జరపలేదని ఆమె అన్నారు. ఆ చట్టాలను కొనిగా సవరించే ప్రభుత్వం ఆలోచనను ఎదుర్కొంగలదేమో పలువురు ముఖ్యమంత్రులు అన్నారు గుర్తించారని, అయినా, అది మాత్రం తొలగడలేదని. ఆ సమస్యను ఎలా పరిష్కరించాలని ఆలోచించవలసిన సమయం ఆసన్నమైనదని శ్రీమతి గాంధి చెప్పారు, రెండు సంవత్సరాలక్రితం ఆ విషయం గురించి ముఖ్యమంత్రులకు తాను వ్రాశానని. ఆ విషయంలో ఇంతవరకు ఏమి జరగనట్టు కనిపిస్తున్నదని ప్రధాని అన్నారు.

ప్రాగుడుకు వ్యతిరేకంగా సాంఘిక పరమైన పద్ధతి తీసుకురావాలని ఆమె కోరారు. అందుకు విద్యాసంస్థలు, స్వచ్ఛందసేవల సమన్వయంతో సారాయి దుకాణాల ప్రారంభించడానికి అనుమతించకూడదని శ్రీమతి గాంధి సూచించారు.

పేదకమీషు కూడున్న కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బరువా, పి. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి సి. చంద్రశేఖర్, వివ్రింగ్ రవాణా శాఖ మంత్రి శ్రీ యు. ఎస్. దీక్షిత్‌లపంకచూరి మద్యనిషేధం కోసం దేశవ్యాప్త ఉద్యమం ప్రారంభించే విషయం ఆలోచించవలసిందని అమె కోరారు.

ఆయన కార్యక్రమాలను అమలుజరపడం, దోషములను అనుసరించడం ఆచార్య వినోబా జాతి అప్పించగల అత్యుత్తమ సేవాకార్యాలని శ్రీమతి గాంధి చెప్పారు.

క్రమశిక్షణను నిలబెట్టాలి

ప్రస్తుత పరిస్థితిని ప్రస్తావించి, కొత్తగా ఏర్పడిన క్రమశిక్షణ వాతావరణాన్ని నిలబెట్టాలని, దేశమంతటా వ్యాపింపజేయాలని, అది కొనితంపోద మాత్రమే ఉండిపోకూడదని ప్రధాని పర్యవసానం చాటు.

సాంఘిక దురుగులను రాజకీయాధిపత్యాలతో సంబంధంలేకుండా అందరు అర్థంచేసుకుని, వాటి తొలగింపుకు లోత్పాదాలన్నారు. పాత విలువలను నిలనిబ్బుబుటానే మన సమాజాన్ని అదుపాటు సమాజంగా మార్చవలసిందని అమె అన్నారు.

ఆచార్య భావే ప్రారంభించిన 'శ్రీశక్తి' ఉద్యమాన్ని గురించి ప్రస్తావించి, ఆ ఉద్యమంపట్ల మాట్లాడుతున్న సమాజంలో తమ స్థానం ఏమిటో ఆ శ్రీలు అర్థంచేసుకొనడానికి లోత్పాదుతుందని శ్రీమతి గాంధి వివరించారు.

భూదానోద్యమ నాయకులు దీర్ఘకాలం జీవించాలని ఆకాంక్షిస్తూ, దేశం ఎదుర్కొంటున్న సమస్యలు అధిగమించడంలో జాతికి లోత్పాదనడానికి ఆయన కృషి కొనసాగించవలసిందని ప్రధాని అన్నారు.

శ్రీ బరువా

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. కె. బరువా ప్రసంగిస్తూ, భూదానోద్యమం విఫలం కాలేదని, దేశంలో ఆ ఉద్యమం పేరును కొన్నదని అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి దేశ స్వాతంత్ర్యాన్ని సంపటితపరచడంలో వినోబా ఎంతో తోడ్పడుతున్నారని శ్రీ దీక్షిత్ చెప్పారు.

సప్లయిస్ శాఖ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడ్కిలర్, రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ రామ్‌నివాస్ మిర్ధా, ఫ్రీడమ్ మునిసిపల్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి విద్యాజెన్‌పాయితూడా వినోదాకు నివాళులర్పించినవారిలో వున్నారు.

రాష్ట్రపతి శుభాకాంక్షలు

ఆచార్య వినోదాచే దీర్ఘకాలం జీవించాలని కోరుతూ రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, పరిస్సా గవర్నర్ అతీ అక్బర్‌ఖాన్, మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు యు. ఎన్. ఢేబరు శుభాకాంక్షలు పంపించారు.

సల్లూరు జాలర్లతో బోటు గల్లంతు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, సెప్టెంబర్ 11— నలుగురు సిబ్బందితో సెప్టెంబర్ ఎనిమిదవ తేదీన తేలు పట్టడానికి ఇక్కడి నుంచి సముద్రంలోకి వెళ్ళినయాంత్రికబోటుజాడ తెలియలేదని అధికార వర్గాల ద్వారా ఇక్కడ తెలియవచ్చింది. ఆ బోటుకోసం నేటి మధ్యాహ్నంవరకు గాలింపు కొనసాగుతున్నది.

సోవియెట్ ఆర్మీనియాలో కళాక్షేత్ర బృందం

ఎరివాన్, (ఆర్మీనియా), సెప్టెంబర్ 12— మద్రాసులోని కళాక్షేత్రానికి చెందిన సంగీత, నృత్య కళాకారుల బృందం సోవియెట్ ఆర్మీనియా రాజధానిలో అతిథులకోసం కొన్ని ప్రదర్శనలు ఇచ్చినట్టు మొన్న టాస్ తెలియజేసింది. రామాయణంపై వారు ఇచ్చిన ప్రదర్శన ప్రేక్షకులను ముగ్ధులను కావించింది. ఈ బృందం మొన్న మాస్కో వెళ్ళింది. వారు రేగా, కీవ్ పట్టణాలను కూడా సందర్శిస్తారు.

నేడే చూడండి

రాజేష్‌ఖన్నా జీనత్ అమన్ యోగితాబాలిగా 'ఆరాధన' చరిత్రను మరిపించే రొమాంటిక్ హిట్!

దర్శక-నిర్మాత శక్తిసామంత

విజయవాడ.... అప్సర (A.C)
వెజాగ్..... జగదాంబ (రంగుల)
కాకినాడ..... స్వప్న (A.C)
గుంటూరు.... రంగమహల్
13-9-75 నుండి ఉ॥ఆటలో
ఏలూరు ..... వేదరాజే
మచిలీపట్నం .... రామకృష్ణ

తమిళ చిత్రం-నెల్లూరు:మాధవ్

అజనబీ

కలర్

సంగీతం R.D.బర్మన్

శ్రీవెంకటరమణాపిక్చర్స్ రిలీజ్

వట్టిమాటలు కట్టిపెట్టి గట్టిపనులు తలపెట్టండి

కిన్నెరసాని ప్రాజెక్టు వద్ద త్వరలో ఆశ్రమ పాఠశాల

గిరిజన ప్రాంతాలలో విద్యకు మూడు కోట్లు ఖర్చుచేయనున్నట్టు మంత్రి శ్రీ భాట్టం వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12— గిరిజన ప్రాంతాలలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని. ఇందుకుగాను మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేసున్నట్టు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నిన్న ఇక్కడ చెప్పారు.

ఖమ్మం జిల్లాలోని కిన్నెరసాని అనకట్ట వద్ద త్వరలోనే ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయనున్నట్టు అయన వెల్లడించారు.

గిరిజన సంక్షేమశాఖ అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు. అందులో షెడ్యూల్డ్ జాతుల పిల్లలకు 275 సీట్లు కేటాయించగా అందులో 50 శాతం కూడా షెడ్యూల్డ్ జాతుల పిల్లలనుంచి దరఖాస్తులు రానందుకు శ్రీ భాట్టం విచారం వ్యక్తంచేశారు. తెలివిగల గిరిజన బాలురకు చేరుపొందిన విద్యా సంస్థలలో విద్య గరపాలని అయన అన్నారు.

గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి షెడ్యూల్డు ప్రాంతాలు, షెడ్యూల్డు కాని ప్రాంతాలు రెండింటిలోను కాలనిర్దేశంలో కూడిన కార్యక్రమాలు రూపొందించాలన్నారు. మిగులు భూముల పంపిణీ కార్యక్రమం త్వరితం చేయాలన్నారు.

ఏ రూపంలోవున్న వెట్టిచాకిరిని రూపుమాపాలని అధికారులను మంత్రి కోరారు. ఏజెన్సీలోవున్న 42 వేల ఎకరాల భూముల బదిలీ కేసులలో 14 వేల ఎకరాల చదరపు మాత్రమే ఇంతవరకు పరిష్కరించినందుకు అయన విచారం వ్యక్తం చేశారు. 20 అంశాల ఆర్థికకార్యక్రమం అమలుకు ప్రధాన కాలం నిర్ణయించిన విషయాన్ని అయన గుర్తుచేశారు. ప్రధాన అంశాలను వచ్చే మార్చి నెలలోపల, ఆ కార్యక్రమంలోని మిగిలిన అంశాలు వచ్చే జూన్ నెలలోపల అమలుజరపాలని శ్రీ భాట్టం చెప్పారు.

జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయాలు పటిష్ఠంచేయాలని, గిరిజన సంక్షేమశాఖకు ప్రత్యేక అధికారులను ఏర్పాటుచేయాలన్న గిరిజనుల కోర్కెలను మంత్రి అంగీకరించారు.

వివిధ గిరిజన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సాధించిన పురోగతిని గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ శ్రీ ఎ. కృష్ణస్వామి, ప్రభుత్వ కార్యదర్శి శ్రీ దిల్లన్‌షూమ్ సమీక్షించారు.

గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రీ సి. ఎస్. వెంకటేశం, గిరిజన వ్యవహారాల పరిశోధన సంస్థ డైరెక్టర్ శ్రీ డి. అర్. ప్రసాద్, శ్రీకాకుళం గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్, ఖమ్మం, అదిలాబాద్, వరంగల్లు ప్రాజెక్టు ఆఫీసర్లు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

ఈనెల 25న "కోరికల దినం"

రాష్ట్ర విద్యార్థి సమాఖ్య నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12— ప్రధాన మంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని సమర్థంగా అమలు జరిపే నిమిత్తమై రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీన "కోర్కెల దినం"గా పాటించాలని అఖిల భారత విద్యార్థిసమాఖ్య రాష్ట్ర శాఖ నిర్ణయించినట్టు ఆ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నారాయణరెడ్డి ప్రకటించారు.

శ్రీ పి. శ్రీనివాసులునాయుడు అధ్యక్షతన ఇటీవల యిక్కడ జరిగిన రాష్ట్ర విద్యార్థి సమాఖ్య పాలక వర్గం సమావేశంలో ఈ నిర్ణయం చేశారు.

విద్యార్థుల హాస్టళ్ళకు, మెస్సులకు నిత్యావసర వస్తువులను అన్నింటిని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు సరఫరా చేయాలని, వారిని కావలసిన పాత్యపుస్తకాలు తదితరమయిన సామగ్రిని సహకార విక్రయ కేంద్రాలద్వారా సప్లయిచేయాలని కోరుతూ ఈ "కోర్కెల దినం" సందర్భంగా బహిరంగసభలు ప్రదర్శనలు జరుపుతారు.

యువజనసమాఖ్య విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 12— భూసంస్కరణలు సక్రమంగా అమలు జరపడానికి కార్మికులకు, వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాలు లభించడానికి, విద్యార్థుల హాస్టళ్ళకు చౌకగా ఆహార పదార్థాల సరఫరాలోను నిఘా సంఘాలు ఏర్పాటుకు సుముఖంగా కృషిచేయడానికి భారతీయ యువజన కాంగ్రెసు, తదితర అభ్యుదయ యువక సంఘాలు తోడ్పడవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ యువజన సమాఖ్య విజ్ఞప్తి చేసింది.

ఈ నెల 5వ తేదీనుంచి మూడురోజుల పాటు నగరంలో జరిగిన అరవ వార్షికోత్సవాల సందర్భంగా చేసిన తీర్మానాలలో ఈ సమాఖ్య ఈసూచనలు చేసింది.

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డైరెక్టరేట్

హైదరాబాద్, సెప్టెంబరు 12— వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డైరెక్టరేట్ కార్యాలయాన్ని హిమాయత్‌నగర్‌లోని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆవరణలో (నంబరు 3—6—155) తాత్కాలికంగా ఏర్పాటు చేశారు.

గ్రామీణావసరాలకు తగినట్టు రూరల్ బ్యాంకుల నిర్వహణ

—కేంద్ర ఆర్థిక శాఖ అధికారి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12— త్వరలో నెలకొల్పనున్న గ్రామీణ బ్యాంకులు గ్రామీణ ప్రాతిపదికపై, గ్రామీణావసరాలకు తగినట్టుగా వాణిజ్య పద్ధతిలో నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుతం వున్న సహకార సంస్థలు, వాణిజ్య బ్యాంకులకు అవి దోహదకారులుగా వుంటాయి. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఎం. నరసింహం ఈ వివరాలు నిన్న తెలియజేశారు.

చిన్న రైతుల పరపతి అవసరాలకు అడుకునే విధంగా గ్రామీణ బ్యాంకులను నెలకొల్పే సమస్యను పరిశీలించిన అధ్యయన బృందానికి శ్రీ నరసింహం అధ్యక్షత వహించారు.

"మా మనసులో వున్న లక్ష్యాలను సాధించడానికి, ప్రస్తుతం వున్న పరపతి సహాయసంస్థలను పునర్వ్యవస్థీకరించడం వల్ల మాత్రమే ప్రయోజనం లేదు" అని ఆయన అన్నారు.

మొత్తం పరపతి అవసరాలలో, గ్రామీణ ప్రాంతాలవారికి ఆర్థిక సహాయ సంస్థలు ఇస్తున్న ఋణ సహాయం వాటా మూడింట ఒక వంతు మాత్రమే నని ఆయన అన్నారు.

గ్రామీణ బ్యాంకులకు ఒక వైపు వాణిజ్య బ్యాంకులతోను, మరొక వైపు ప్రాథమిక స్థాయి రైతు సేవాసంఘాలతో సంబంధాలుంటాయని శ్రీ నరసింహం పేర్కొన్నారు.

వచ్చే అక్టోబరు రెండవ తేదీనాటికి కనీసం 15 గ్రామీణ బ్యాంకులు నెలకొల్పాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయించిందన్నారు. 1978 నాటికి అటువంటి బ్యాంకులు 50 నెలకొనగలవన్నారు.

ఈ బ్యాంకులలో పనిచేసేవారి వేతనాలు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతన వ్యవస్థ ప్రాతిపదికపై వుంటాయి.

శ్రీ సుంకర సత్యనారాయణ మృతికి కమ్యూనిస్టు నాయకుల సంతాపం

హైదరాబాద్, సెప్టెంబర్ 12— ప్రఖ్యాత అభ్యుదయ రచయిత శ్రీ సుంకర సత్యనారాయణ ఆకస్మిక మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం కార్యదర్శి శ్రీ ఎన్. రాజశేఖర రెడ్డి, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కౌన్సిల్ కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ దిగ్భ్రాంతి, సంతాపం ప్రకటించారు.

ఆయన మరణంతో ఒక అభ్యుదయ మేధావి, రచయిత, నాటక రచయితను ఆంధ్రప్రదేశ్ కోల్పోయిందని వారి ప్రకటనలో వున్నది. తమ ప్రగాఢ సంతాపాన్ని వారు ప్రకటించి. మృతుని కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

కలకత్తాలోని వివిధ భాగాలపై రష్టమ్స్ అధికారులు దాడిచేసి, దొంగరవాణా వస్తువులను స్వాధీనం చేసుకున్నప్పటి ఫొటో

సహకార రంగంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి కృషి

—కేంద్ర మంత్రి శ్రీ ఎ. సి. జార్జి వివరణ

తిరువేంద్రం, సెప్టెంబరు 12 — కండెలు (స్పిండిల్స్) అయిదవ ప్రణాళికలో ఏర్పాటుచేయాలనే ప్రతిపాదన వున్నట్టు శ్రీ జార్జి వెల్లడించారు.

చేనేత మగ్గాలకోసం 60 శాతంనూలు కేటాయించవలసిందిగా కొత్త మిల్లులను పత్తిడి చేయగలమని అయన అన్నారు.

సహకార రంగంలో ఎక్కువ నూలు మిల్లులు నెలకొల్పే యోచన కూడా వుందన్నారు.

సదస్సుకు కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ ప్రారంభోత్సవంచేస్తూ, చేనేత పరిశ్రమ సబ్సిడీపై ఎక్కువగా ఆధారపడకుండా, స్వంత కాళ్ళపై నిలబడగల్గేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఐదవ ప్రణాళికలో చేనేత ఉత్పత్తులు 220 కోట్ల చదరపు మీటర్లనుంచి 300 కోట్లకు పెంచే ప్రతిపాదన వుందని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ చెప్పారు. ఈ లక్ష్య సాధనకు కేంద్రం, రాష్ట్రాలు కృషిచేయాలన్నారు.

తొలుత కేరళ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ టి. వి. థామస్ సభికులకు స్వాగతం చెప్పారు.

చేనేత కార్యక్రమాలకు కేంద్రం 60 కోట్ల రూపాయలు కేటాయించినట్టు తెలుస్తున్నదని, ఆ మొత్తం ఏ మాత్రం చాలదని శ్రీ థామస్ అన్నారు.

శ్రీ చెంచు రామానాయుడు మృతికి పలువురి సంతాపం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 12— 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలుకు ఏర్పడిన ప్రణాళిక జిల్లా రెవిన్యూ కమిటీ మొన్న ఇక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ కె. స్వామినాథన్ అధ్యక్షతన సమావేశమైనది.

జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అయిన శ్రీ చెంచు రామానాయుడు అకస్మిక మరణంపట్ల సంతాపం తెలియజేస్తూ ఈ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

కాలేజి మూసివేత

మొన్న అకస్మికంగా మరణించిన శ్రీ చెంచు రామానాయుడు స్మృతిపట్ల గౌరవ సూచకంగా ఇక్కడ వెలిగిడి వెంకటేశ్వర్లు సంగమ్మ కాలేజికి సెలవు ప్రకటించాడు. శ్రీ చెంచు రామానాయుడు ఈ కాలేజీ కమిటీ అధ్యక్షుడు.

ఆ కాలేజి పాలకవర్గం, సిబ్బంది, విద్యార్థులు సమావేశమై శ్రీ చెంచు రామానాయుడు మృతిపట్ల తమ సంతాపం తెలియచేస్తూ ఒక తీర్మానం చేశారు.

శ్రీ ప్రగడ కోటయ్య సంతాపం

శ్రీ చెంచు రామానాయుడు మృతిపట్ల రాష్ట్రం ఒక మంచి కాంగ్రెసు నాయకుని కోల్పోయిందని పి. సి. సి. కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వెలిగిడి వెంకటేశ్వర్లు సంగమ్మ కాలేజి కరిటీ ఉపాధ్యక్షుడు శ్రీ బత్తుల సూర్యనారాయణ అధ్యక్షతన సంతాప సభ జరిగింది. శ్రీ చెంచు రామానాయుడు సేవలను కొనియాడుతూ శ్రీ ప్రగడ కోటయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ రఘురామయ్య సంతాపం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12— ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శ్రీ ఎన్. చెంచు రామానాయుడు మరణించినందుకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య తన ప్రగాఢ సంతాపం వ్యక్తంచేశారు. ఆయన గొప్ప దేశభక్తుడని. ఆంధ్రప్రదేశ్ వృద్ధ కాంగ్రెసు నాయకులలో ఆయన ఒకరని శ్రీ రఘురామయ్య ప్రకటనలో వున్నది. ఇన్ని సంవత్సరాలు కాంగ్రెసు పార్టికి గొప్ప బలమని, ప్రభుత్వంలో పుండగా పరిపాలన దక్షతగా ఆయన పేరు సంపాదించారని కేంద్ర మంత్రి ప్రశంసించి, ఆయన మరణం వల్ల యేర్పడిన లోటును భర్తీ చేయడం సులభం కాదన్నారు.

సింగరేణి కాలరీస్ సిబ్బంది ఆదర్శం

ప్రధాని సహాయ నిధికి ఆరు లక్షల రూపాయల విరాళం

హైదరాబాద్, సెప్టెంబర్ 12— కొత్తగూడెంలోగల ప్రభుత్వ యాజమాన్యంలోని సింగరేణి కాలరీస్ ఉద్యోగులు ప్రధాని సహాయ నిధికి తమ ఒకరోజు వేతనం ఆరు లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు.

కాంటరీస్‌చైర్మన్, చేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. ఎస్. రాజన్ ఆరు లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రికి మొన్న ఇక్కడ అందచేశారు.

ముఖ్యమంత్రి చెక్కును స్వీకరిస్తూ, సింగరేణి కాలరీస్ కార్మికులు, సిబ్బంది అత్యున్నత ఆదర్శాన్ని శ్లాఘించారు. ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ఉద్యోగులు, కార్మికులు కూడా సింగరేణి కాలరీస్ సిబ్బంది ఆదర్శాన్ని అనుసరించగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మహిళా సంక్షేమం గురించి సాహిత్య అకాడమీ సదస్సు

హైదరాబాద్, సెప్టెంబరు 12— అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ వచ్చే నెల 27 వ తేదీన 20 వ శతాబ్దంలో తెలుగు రచనలు-మహిళల సంక్షేమం అనే అంశం గురించి చర్చా గోష్ఠి ఏర్పాటు చేసింది.

కేంద్ర ప్రభుత్వ న్యాయ, కంపెనీ వ్యవహారాలశాఖ స్టేట్-మంత్రిణి డాక్టర్ సరోజినీపుహిషి గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీమతి అవుల జయప్రదాదేవి అధ్యక్షత వహిస్తారు.

అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు నిన్న విలేకరులచేసిన ప్రకటనలో ఈ సంగతులున్నాయి.

క్రీడాభిరామం

ఇంటర్ యూనివర్శిటీ బాడ్మింటన్ పోటీలు

కేరళ జట్టులు ఫైనల్స్‌లో ప్రవేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12— ఇంటర్ యూనివర్శిటీ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో కేరళకు చెందినపురుషుల, మహిళల జట్టులు రెండూ ఫైనల్స్‌లో ప్రవేశించాయి.

పురుషుల సెమీ-ఫైనల్స్‌లో కేరళ జట్టు బొంబాయిని 3-1 తేడాలోను, ఢిల్లీని, పంజాబ్ 3-0 తేడాలోను ఓడించాయి.

మహిళల సెమీ-ఫైనల్స్‌లో కేరళ జట్టు మద్రాసును 3-1 తేడాలో ఓడించింది.

బంగోలులో ఆంధ్ర బ్యాడ్మింటన్ పోటీలు

గుంటూరు, సెప్టెంబరు 12— ఐదవ ఆంధ్రబ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు అక్టోబరు 9 నుంచి 12 వ తేదీ వరకు ప్రకాశంజిల్లా బంగోలులో జరుగుతాయి. పాల్గొనేవారికి ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. ఆంధ్ర 12 జిల్లాలవారు పాల్గొనడానికి అర్హులు.

పురుషుల సింగిల్స్, డబుల్స్, మిక్సెడ్ డబుల్స్, జెంటర్ సింగిల్స్, డబుల్స్, జూనియర్ సింగిల్స్, డబుల్స్, బాలికల సింగిల్స్, డబుల్స్, జూనియర్ బాలుర సింగిల్స్, (15 సంవత్సరాల లోపు) పోటీలు జరుగుతాయి.

గుంటూరుజిల్లా వాలీబాల్ జట్టుల ఎన్నిక

గుంటూరుజిల్లా వాలీబాల్ జూనియర్ బాలుర, బాలికల జట్టుల ఎన్నిక ఈనెల 14వ తేదీన బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరుగుతుంది. వచ్చే అక్టోబరు పదవతేదీనాటికి అభ్యర్థులు 18 ఏళ్ళలోపువారు అయివుండాలి. ఎన్నికకుముందు అభ్యర్థులు తమ విద్యాసంస్థ అధిపతి సంతకంలోగాని తాసిల్దారు సంతకంలోగాని వయస్సును తెలిపే పత్రాలను సమర్పించాలి.

ఈ ఎన్నికలో నెగ్గినవారు నెల్లూరులో అక్టోబరు 4, 5 తేదీలలో జరిగే ఆంధ్రప్రాంతం జట్టుల ఎన్నిక పోటీలలో గుంటూరుజిల్లా తరఫున పాల్గొంటారు. బాలురు ఛాంపియన్‌షిప్‌లు అక్టోబరులో గుంటూరులో జరగనున్నాయి.

అక్టోబరులో గుంటూరుజిల్లా వాలీబాల్ పోటీలు

గుంటూరుజిల్లా వాలీబాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఇటీవల డాక్టర్ సత్యనారాయణ అధ్యక్షతన బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగింది.

పెద్ద టోర్నామెంటులతోపాటు, గుంటూరు జిల్లా వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను 17, 18, 19 తేదీలలో గుంటూరులో జరపాలని నిర్ణయించారు.

డాక్టర్ టి. సత్యనారాయణ అధ్యక్షుడుగా, శ్రీ సి. హెచ్. కృష్ణమూర్తి గౌరవ కార్యదర్శిగా, శ్రీ వి. సుబ్బారావు కోశాధికారిగా, కొత్తకార్యనిర్వాహకవర్గం ఎన్నికయింది.

కాకినాడలో అక్టోబరులో గోల్డ్‌కప్ బ్రిడ్జి పోటీలు

కాకినాడ, సెప్టెంబర్ 12— లిబరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అయిదవ వార్షిక గోల్డ్‌కప్ బ్రిడ్జి టోర్నమెంట్ ఛాంపియన్‌షిప్ పోటీలు స్థానిక సూర్యకళా మందిరంలో అక్టోబరు 2, 3, 4, 5 తేదీలలో జరుగుతాయని తూర్పు గోదావరి బ్రిడ్జి అసోసియేషన్ ఒక కరపత్రంలో తెలిపింది.

ఎంట్రీలను శ్రీ కె. వి. సుబ్బారావు, ఇంతియాజ్ స్టీమ్‌షిప్ కంపెనీ, కస్టర్డియల్ రోడ్డు, కాకినాడ 53300, అన్న చిరునామాకు పంపాలి.

కేంద్రం ఉద్యోగులకు 4644 గృహాల నిర్మాణం

ప్రధాన నగరాలలో చేపట్టడానికి పథకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12— కేంద్ర ప్రభుత్వ సిబ్బందిలో అల్పాదాయ, మధ్యాదాయ వర్గాల వారికి దేశంలోని వివిధ పట్టణాలలో 4644 ఫ్లాట్లను నిర్మించాలని కేంద్ర పద్దుల, గృహ నిర్మాణాల శాఖ తలపెట్టింది.

ఈ నిర్మాణాలను వర్తమాన ఆర్థిక సంవత్సరంలో పూర్తిచేయాలని ఈ శాఖ సంకల్పిస్తున్నది.

వీటిలో 1982 ఫ్లాట్లను ఢిల్లీలోను, 1400 ఫ్లాట్లను కలకత్తాలోను, 1000 ఫ్లాట్లను బొంబాయిలోను, మిగిలిన వాటిని ఇతర నగరాలలోను నిర్మిస్తారు.

ఈ ఫ్లాట్లు నిర్మాణం నిమిత్తం ఈశాఖ బడ్జెట్‌లో ఏడు కోట్లను కేటాయించడం జరిగింది. ప్రభుత్వ రంగంలో నివాస భవనాల నిర్మాణంపై ఆంక్షలు ఉన్నా, కేంద్ర సిబ్బందిలో అల్పాదాయ వర్గాల వారు గృహవసతి విషయంలో ఏడ్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా ఈ ఫ్లాట్ల నిర్మాణానికి ప్రత్యేకంగా అనుమతించడం జరిగింది.

జంటనగరాలలో కుటుంబనియంత్రణ కార్యక్రమానికి ప్రోత్సాహం

హైదరాబాద్, సెప్టెంబరు 12— వేసక్టమీ ఆపరేషన్ చేయించుకునే తన ఉద్యోగులకు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సరికొత్త సౌకర్యం కల్పించింది. ఇట్టి శస్త్రచికిత్స చేయించుకునే ఉద్యోగి తన అప్పులు తీర్చుకొనడానికి హైదరాబాద్ కార్పొరేషన్ 500 రూపాయలు అప్పుగా ఇస్తున్నది.

ఉద్యోగుల తరఫున ఈ ఋణాలను స్టేట్ బ్యాంకిసుంచి కార్పొరేషన్ తీసుకొంటున్నట్టు ఒక పత్రికా ప్రకటనలో వున్నది.

కిందటి నెలలో నగరంలో ఏర్పాటయిన మిని వేసక్టమి శిబిరంలో ఎనభైమంది మునిసిపల్ ఉద్యోగులు ఈ ఆపరేషన్లు చేయించుకొన్నారు.

వన్నెండు పట్టణ కుటుంబనియంత్రణ కేంద్రాలు, 18 శిశుసంక్షేమ కేంద్రాలను జంటనగరాలలో కార్పొరేషన్ ఏర్పాటు చేసింది.

ఈ కొత్త సౌకర్యం కల్పించిన పరితంగా జంటనగరాలలో, విశేషించి మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగులలో కుటుంబనియంత్రణ కార్యక్రమం చురుకుగా అమలు జరుగుతున్నది.

రాష్ట్రపతి నాగపూరు కార్యక్రమం

నాగపూరు, సెప్టెంబర్ 12— రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ సెప్టెంబర్ 14వ తేదీన నాగపూరు సందర్శిస్తారు. ఆయన హైదరాబాద్ నుంచి విమానంలో ఢిల్లీ వెడుతూ ఇక్కడ ఆగుతారు. జి. ఎస్. కాలేజి 30వ వార్షికోత్సవాన్ని ఆయన ప్రారంభిస్తారు. ఆయన అదే రోజు సాయంత్రం తిరిగి ఢిల్లీ వెడతారు.

మాంగనీస్ కార్మికుల కనీస వేతనాల సవరణ

ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12— మాంగనీస్ గనులలో పనిచేసే సుమారు 30 వేల మంది కార్మికుల కనీస వేతనాలను సవరించాలని ప్రభుత్వం నిశ్చయించింది.

పెంచిన వేతనాలు వారికి రోజుకు 5-80 రూపాయల నుంచి 8-70 వరకు వుంటాయని కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటనద్వారా తెలిసింది.

మాంగనీస్‌గనులలో కనీస వేతనాలను గతంలో 1973 జూలైలో సవరించారు.

ప్రస్తుతం కొత్త వేతనాలలో నైపుణ్యం లేనివారికి రోజుకు 5_80, ఒక మోస్తరు నైపుణ్యం వున్నవారికి 7_25, పూర్తిగా నిపుణులు, గుమాస్తా సిబ్బందికి 8_70 రూపాయల చొప్పున ఇస్తారు.

ప్రస్తుతం వివిధ తరగతులకు చెందిన మాంగనీస్ కార్మికులు, ఉద్యోగులకు రోజుకు నాలుగునుంచి ఎనిమిది రూపాయలు లభిస్తున్నది.

బంగ్లాదేశ్‌లో చర్చలకు పాక్ సంసిద్ధత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12— అన్ని విషయాలలోను బంగ్లాదేశ్ నూతన మంత్రి వర్గంలో చర్చలకు పాకిస్తాన్ సిద్ధంగా వున్నట్టు పాక్ ప్రధాని భుట్టో మొన్న చెప్పారు. వియన్నాలో పత్రికల వారితో మాట్లాడుతూ అయన పై విధంగా అన్నట్టు పాకిస్తాన్ రేడియో తెలిపింది.

UPSC Advt. No. 37

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

1. One Professor of Biochemistry, Jawaharlal Instt, Pondichery (Post pmt). Pay: Rs. 1500-60-1800-100-2000 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: (A) (i) Post-grad Deg in Biochemistry. (ii) 5 yrs teaching exp as Reader/Asstt Professor in Biochemistry in medical college, after post-grad qual. OR (B) (i) A medical qual. (ii) M.D., Ph.D., D.Sc., M.Sc., or M.R.C.P. (with Biochemistry as a special subject). (iii) 5 yrs teaching exp as Reader/Asstt Professor in Biochemistry in medical college, after post-grad qual.
2. One Sr Admin Offer Gr I, Def Min. (Post temp likely to continue indef) (Resvd for SC). Pay: Rs. 1100-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: II Cl Deg of recog univ. 7 yrs admin exp in supervisory capacity in Govt or Semi-Govt orgn or in commrcl concern of repute.
3. One SSO-II, Aero Bio Engg Unit, Bangalore, Def Min. (Post temp likely to continue indef). Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Pref below 30 yrs. EQ: II Cl deg in Mech Engg. 2 yrs exp in workshop.
4. One SSO-II, Aero Bio Engg Unit Bangalore, Def Min. (Post temp likely to continue indef). Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Pref below 30 yrs. EQ: II Cl deg in Elect/Electronics Engg. 2 yrs exp in design & analysis of control systems.
5. Eleven SSOs-II, Deptt of Def Productions, Def Min. (Posts temp likely to continue). Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Pref below 30 yrs. EQ: II Cl deg in Mech Engg. 2 yrs exp in res/design & dev/inspection in Armaments.
6. Two Jr Res Offers, Central Instt of Indian Languages, Mysore (Posts temp likely to continue). Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300 (Revised). Age: Not exceeding 35 yrs. EQ: II Cl Master's deg in Statistics. 3 yrs res or teaching exp in the field of Linguistics.
7. One Mineralogist (Jr), Geological Survey of India (Post pmt, apptt on temp basis). Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Not exceeding 35 yrs. EQ: (i) Master's deg in Physics or Geophysics or Geology/Applied Geology or Diploma in Applied Geology from Indian School of Mines, Dhanbad. (ii) 3 yrs exp in X-Ray & Spectroscopy & other lines of Mineral studies incl res exp in these lines.
8. One Sr Lecturer in Clothing & Textile, Home Sc College, Chandigarh Admn. (Post temp likely to continue on yr to yr basis). Pay: Rs. 700-40-1100. Age: Not exceeding 40 yrs. EQ: Master's deg in Textile Tech/Textile Chemistry/Textile manfctr. 5 yrs teaching/res/pract exp in recog instn.
9. One Curator, Govt Museum & Art Gallery, Chandigarh Admn. (Post temp likely to continue indef & be made pmt in due course). Pay: Rs. 700-40-980/40-1100. Age: Not exceeding 40 yrs. EQ: (i) II Cl Master's deg in Anthropology. (ii) Dip in Museology & 5 yrs exp in Museum of standing or a comparable post. Or 7 yrs exp in Museum of standing or a comparable instn. (iii) Res exp with evidence of published res work. (iv) Field exp & pract trg in Anthropology.
10. One J.S.O., Electronics & Radar Dev Estt, Bangalore, Def Min. (Post temp likely to continue indef). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Pref below 30 yrs. EQ: II Cl deg in Elect Engg or II Cl M.Sc (Physics) with Electronics as special subject or eqv.
11. One Tech Offcr, Dte of Plant Protection, Quarantine & Storage, Agri & Irrig Min. (Post pmt, apptt on temp basis). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 30 yrs. EQ: (i) M.Sc or B.Sc deg with Zoology or Agrl Zoology or Agri. (ii) 2 yrs exp in case of M.Sc deg holders & 5 yrs exp in case of B.Sc deg holders of res in insect pests & methods of their control. (iii) Some pract knowledge of methods of control of pests, pesticides, plant protection machines & their uses.
12. One Tech Offcr, Shipping & Transport Min. (Post temp likely to continue on long term basis) (Resvd for ST, failing for SC & failing both unresvd). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised). Age: Not exceeding 40 yrs. EQ: Master's Deg of recog univ. 5 yrs exp in shipping or chartering work.
13. One Librarian, Gr I, Deptt of Commercial Intelligence & Statistics, Calcutta, Com Min. (Post pmt). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised). Age: Not exceeding 35 yrs. EQ: (i) Master's deg of recog univ. (ii) Degl Dip in Lib Sc. (iii) 5 yrs exp in respcn capacity in Lib of standing incl exp of Bibliography.
14. One Asstt Medical Offcr (Tuberculosis), All India Instt of Hygiene & Public Health, Calcutta, DGHS (Post pmt, apptt on temp basis). Pay: Rs. 650-30-740-35-880-EB-40-960 plus NPA @ Rs. 150 p.m. upto the pay of Rs. 880 & @ Rs. 200 p.m. beyond that. Age: Not exceeding 30 yrs. EQ: A recog medical qual.
15. One Master in History, Rashtriya Indian Military College, Dehra Dun, Def Min. (Post pmt) (Resvd for SC). Pay: Rs. 650-30-740-35-880-EB-40-960 (Revised). Age: Not exceeding 40 yrs. EQ: II Cl Master's Deg in History. Deg or Dip in Teaching or 2 yrs teaching exp in recog school/college.
16. Two Scientific Asstts (Physical), National Test House, Calcutta, Supply & Rehab Min. (Posts pmt, apptt on temp basis) (1 post resvd for SC). Pay: Rs. 650-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. EQ: Master's deg in Physics (Pure or Applied) or Master's deg in Chemistry (Pure or Applied or Indstrl) or deg in Textile Tech or deg in Rubber & Plastic Tech or deg in Chemical Tech.
17. Two Scientific Asstts (Mech), National Test House, Calcutta, Supply & Rehab Min. (Posts pmt apptt on temp basis) (1 post resvd for ST). Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. EQ: Master's deg in Physics (Pure or Applied) or deg in Mech Engg/Metallurgy.
18. One Scientific Asstt (Chemical), National Test House, Calcutta, Supply & Rehab Min. (Post temp likely to continue indef & be retained on pmt basis eventually). Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. EQ: Master's deg in Chemistry (Pure or Applied or Indstrl) or Deg in Chemicel Engg or Chemical Tech.
19. One Sr Res Asstt, Office of Chief Engr & Administrator, New Mangalore Port, Shipping & Transport Min. (Post temp likely to continue indef). Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. Not relaxable

1977 జూన్ నాటికి కనపూర్ కాల్వ నిర్మాణం పూర్తి

మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, సెప్టెంబరు 12— నెల్లూరు జిల్లాలోని మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టు కనపూర్ కెనాల్ పని 1977 జూన్ నాటికి పూర్తికాగలదని మధ్యతరహా ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు ఇక్కడ చెప్పారు.

ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని పరిశీలించి వచ్చిన తర్వాత శ్రీ కృష్ణమూర్తినాయుడు పత్రికలవారితో మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిని జరుగుతున్నదని, 1977 జూన్ నాటికి పూర్తి చేయాలని సంకల్పించామని వివరించారు.

మీడియమ్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ జె. రాజారావు, మేజర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ జె. ఎ. మూర్తి, సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ సూపరింటెండెంట్ డాక్టరు జె పురుషోత్తం, నెల్లూరు సూపరింటెండెంటు ఇంజనీర్ శ్రీ వి. వి. రెడ్డి, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డిగార్లతో కలసి మంత్రి ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని పరిశీలించారు.

కాల్వలో దాదాపు మూడు మైళ్ళ పొడవునా త్రవ్వకం చాలా క్లిష్టమని పేర్కొన్నారని, ఇందులో కొంత భాగాన్ని ఈ వరకే పూర్తి చేయడం జరిగిందని. ఈ ఏడాది ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 50 లక్షల రూపాయలు కేటాయించామని మంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఇంకా 140 లక్షల రూపాయలు అవసరమని ఆయన చెప్పారు.

గండిపాలెం ప్రాజెక్టు

జిల్లాలో మరొక మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టు గండిపాలెం ప్రాజెక్టును గురించి మంత్రి ప్రస్తావిస్తూ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఈ ఏడాది 15 లక్షలు కేటాయించినట్టు చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమైనదని, 30 లక్షల రూపాయల మేరకు పెండర్లు పిలవడం జరిగిందని మంత్రి చెప్పారు. అనుకున్న కార్యక్రమం ప్రకారం వాటిని పూర్తిచేయడానికి వచ్చే ఏడాది ప్రభుత్వం మరికొన్ని నిధులు సమకూర్చగలదని కూడా శ్రీ కృష్ణమూర్తినాయుడు చెప్పారు.

కనుపూర్ కెనాల్, గండిపాలెం ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమాలకు నాలుగు సబ్ డివిజన్స్‌లో ఒక స్పెషల్ డివిజన్ ఏర్పాటు చేసినట్టు కూడా మంత్రి వివరించారు.

సోమశిల ప్రాజెక్టుకు 50 లక్షలు మంజూరు

నెల్లూరు, సెప్టెంబరు 12— ఈ ఏడాది సోమశిల ప్రాజెక్టుకు 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు మధ్యతరహా ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వానిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు నిన్న ఇక్కడ చెప్పారు.

వచ్చే ఏడాది కనీసంగా మరొక కోటి రూపాయలు కేటాయించగలనని ముఖ్యమంత్రి వాగ్దానం చేసినట్టు ఆయన వెల్లడించారు.

సంగం ఆనకట్ట, సోమశిల ప్రాజెక్టు స్థలాలను పరిశీలించి తిరిగి వచ్చిన తర్వాత విన్న పత్రికలవారితో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు.

క్రెస్టుగేట్లు, కెనాల్ లైనింగ్ తప్ప మిగతా పనులన్నింటినీ చేపట్టవలసిందిగా చీఫ్ ఇంజనీర్‌ను ఆదేశించినట్టు ఆయన చెప్పారు.

కావలి కాల్వను పది మైళ్ళ పొడవునా త్రవ్వడానికి పెండర్లు పిలిచినట్టు కూడా మంత్రి చెప్పారు. దీనికి 15 లక్షల రూపాయల మేరకు ఖర్చు కాగలదు.

ఇరిగేషన్ శాఖ పునర్వ్యవస్థీకరణ

ఇరిగేషన్‌శాఖను పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నట్టు మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు వెల్లడించారు.

పని చురుకుగా సాగడానికి మైనర్, మీడియమ్, మేజర్ ఇరిగేషన్ పథకాలన్నింటినీ నిర్వహించడానికి ప్రతి జిల్లాకు ఒక సూపరింటెండెంట్ ఇంజనీర్, నాలుగు లేక అయిదు జిల్లాలకు కలిసి ఒక చీఫ్ ఇంజనీర్ వుండగలరని ఆయన తెలియజేశారు.

వెంకటాచలం పంచాయతీ సమితి కార్యాలయంలో మొన్న ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చిత్రపటాన్ని ఆవిష్కరించిన తర్వాత రైతుల సభలో ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

రాష్ట్రంలో ఓవర్ డ్రాఫ్ట్ పరిస్థితిని అంతమొందించినందును ఆయన ముఖ్యమంత్రిని కొనియాడారు.

ఆసెంబ్లీ స్పీకర్ శ్రీ రేదాల దశరథ రామిరెడ్డి స్వర్గీయ వంగల్లు కోదండరామిరెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

సభకు శాసనమండలి సభ్యుడు శ్రీజి. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. నెల్లూరు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి కోరారు.

సభా ప్రారంభంలో సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథరామిరెడ్డికి స్వాగతం చెప్పారు. మీడియమ్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ జె. రాజారావు కూడా ప్రసంగించారు.

పెద్దాపురంలో ఉచిత నేత్ర చికిత్స

178 మందికి ఆపరేషన్‌లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, సెప్టెంబరు 12— పెద్దాపురంలోని అర్యవైశ్య సత్రంవద్ద లయన్స్ క్లబ్ తొమ్మిది రోజులపాటు నిర్వహించిన ఉచిత నేత్ర చికిత్సా కేంద్రంలో 178 మందికి శస్త్రచికిత్సలు చేశారు. ఈ శిబిరం మొన్నటితో ముగిసింది.

ఎఫ్‌థోర్‌మాలజీ, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. బిందుమాధవరావు, కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రి సంచార నేత్ర చికిత్స విభాగం అధికారి డాక్టర్ సత్యనారాయణ ఇతర డాక్టర్ల సహాయంతో ఈ శస్త్రచికిత్సలు జరిపారు.

మొన్న జరిగిన ముగింపు సమావేశంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ అర్. తిరుపతిరావు డాక్టర్లకు, సర్జింగ్ సిబ్బందికి మెమెంటోలు రోగులకు కళ్ళజోళ్ళు బహూకరించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ ముప్పన రామారావు మాట్లాడుతూ, ఈ శిబిరం నిర్వహణకు 20 వేల రూపాయలు ఖర్చు అయినట్టు వెల్లడించారు.

లయన్స్ క్లబ్ సహాయ కార్యదర్శి శ్రీ బచ్చు రామమోహనరావు వందన సమర్పణ చేశారు.

హైస్కూలు పాకల పునర్నిర్మాణం

వినుకొండ రోటరీక్లబ్బు ఆదర్శం

వినుకొండ, సెప్టెంబరు 12— గుంటూరు జిల్లా వినుకొండ రోటరీక్లబ్బు వారు ఇటీవల స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి హైస్కూల్ ఆవరణలో శిథిలమై వున్న పాకలను రు. 3,200 ఖర్చుతో నూతనంగానిర్మించి నాలుగు బ్లాక్‌బోర్డులను కాలేజివారికి స్వాధీనంచేశారు.

వినుకొండ తహసీల్దారు శ్రీ ఎ. లక్ష్మయ్య ఈ పాకలకు ప్రారంభోత్సవం చేశారు.

క్లబ్బు సర్వీసు డైరెక్టరు శ్రీ కజ్జీయం చినవెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఈ పాకలు నిర్మించారు.

వినుకొండలో కోపరేటివ్ స్టోర్స్‌కు పాలకవర్గం ఎన్నిక

వినుకొండ, సెప్టెంబరు 12— ఇటీవల గుంటూరుజిల్లా వినుకొండలో 'జ్యోతి కోపరేటివ్ స్టోర్సు' ప్రారంభోత్సవం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో జరిగినది.

శ్రీ రావకొండ కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ జొన్నలగడ్డ శ్రీరామమూర్తి ప్రెసిడెంటుగా, శ్రీ జక్కా బాలకృష్ణమూర్తి వైస్-ప్రెసిడెంటుగా, డైరెక్టర్లుగా డాక్టరు రావూరి సాంబయ్య, శ్రీయుతులు పెసుగొండ వెంకటసుబ్బారావు, కోట హనుమంతరావు, యక్కల రామమోహనరావు, యక్కల శ్రీరామమూర్తి, శ్రీమతి నల్లూరు సుబ్బమకుమారి, శ్రీమతి తెల్లకుల అంజనీదేవిని తాత్కాలికంగా ఎన్నుకున్నారు.

జిల్లా కోపరేటివ్ రిజిస్ట్రారు మేనేజింగ్ డైరక్టరుగా, వినుకొండ తాలూకా తహసీల్దారు ఎక్స్‌అఫిషియో ప్రెసిడెంటుగా వ్యవహరిస్తారు.

గిరిజన బాలురకు రెసిడెన్షియల్ స్కూల్

కిన్నెరసాని ఆనకట్టవద్ద ఏర్పాటుకు ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, సెప్టెంబరు 12— గిరిజన బాలురకు రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇటువంటి స్కూల్ ఏర్పాటు చేయడం దేశంలో ఇదే ప్రథమం.

ఈ స్కూల్‌ను తెలంగాణా ప్రాంతంలోని కిన్నెరసాని ఆనకట్టవద్ద నెలకొల్పుతారు. వచ్చే అక్టోబర్‌లో ఈ స్కూల్‌లో 80 మంది బాలురను చేర్చుకుంటారు. వీరిలో 80 శాతం గిరిజన బాలురుకాగా, మిగిలిన ఖాళీలలో షెడ్యూల్డ్ కులాల, వెనుకబడిన తరగతుల పిల్లలను చేర్చుకుంటారు.

ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రాంతాలకు ప్రస్తుతం మూడు రెసిడెన్షియల్ స్కూల్స్ వున్నాయి. ఆ స్కూల్స్‌లో కుంలో సంబంధం లేకుండా అందరినీ చేర్చుకుంటారు.

హైదరాబాద్‌లో నెహ్రూ జూలాజికల్ పార్కులో ఆఫ్రికన్ తెల్ల ఖడ్గమృగాలను కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రవేశపెట్టినప్పటి ఫొటో. రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ జె. చొక్కారావు, అటవీ శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారిలను కూడా ఫొటోలో చూడవచ్చు

సమాజంలో స్త్రీలకు సముచిత స్థానం

విజయనగరం గోష్ఠిలో పలువురి అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, సెప్టెంబరు 12—సమాజంలో మహిళలకు సముచిత స్థానం కల్పించడానికి అన్ని వర్గాలవారు కృషి చేయవలసిన ఆవశ్యకత కలదని ఇటీవల ఇక్కడ జరిగిన గోష్ఠిలో పలువురు వక్తలు ఉద్ఘాటించారు.

విజయనగరం "జేసీస్" ఏర్పాటు చేసిన గోష్ఠిలో శ్రీమతి శకుంతలా నాయర్ మాట్లాడుతూ వేదకాలం నుంచి ఇప్పటి వరకు సమాజంలో మహిళల స్థానం గురించి వివరించారు.

పార్లమెంటులోను, శాసన సభలలోను, పంచాయతీరాజ్ సంస్థలలోను 50 శాతం స్థానాలు మహిళలకు ప్రత్యేకించాలని ఆమె కోరారు.

ఈ సభలో శ్రీమతి డి. సరస్వతిదేవి, శ్రీమతి కె. లక్ష్మి, శ్రీమతి బి. వి. సీతాకుమారి ప్రభృతులు ప్రసంగించారు.

ఈ గోష్ఠికి క్లబ్ అధ్యక్షుడు శ్రీ డి. వి. మల్లి భాస్కరుడు అధ్యక్షత వహించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ మిర్చూరి ముఖ్య అతిథిని, వక్తలను పరిచయం చేశారు. ప్రొఫెసర్ కె.వి. రమణ మోడరేటర్‌గా వ్యవహరించారు.

విద్యుద్ఘాతానికి నంద్యాల విద్యార్థి మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, సెప్టెంబరు 12—కర్నూలు జిల్లా నంద్యాల పాలిటెక్నిక్‌లో రెండవ సంవత్సరం ఎల్. ఇ. ఎం. చదువుతున్న నాగరాజు (21) అనే విద్యార్థి విద్యుద్ఘాతంవలన మొన్న మరణించాడు.

అతను ప్రాక్టికల్ నాలెడ్జి కొరకు రేడియో షాప్‌లో శిక్షణపొందుతున్నాడు. అక్కడే కరెంట్ షాక్ తగిలి మరణించాడు.

అతని తండ్రి శ్రీ నాగన్న మునిసిపల్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు.

లారీ ఢీకొని అన్నాచెల్లెలు మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొవ్వూరు, సెప్టెంబరు 12— పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరుకు సమీపాన మలకపల్లి హైస్కూలులో చదువుకునే 12 సంవత్సరాల విద్యార్థి అన్నంరెడ్డి వెంకటరావు పదేండ్ల వయస్సుకల తన చెల్లెలు సత్యకుమారిని స్కూలు వదిలిపెట్టిన తరువాత మెలుదూరంలో వున్న ధర్మవరంవైపు మోస్తున్న సైకిల్‌మీద ఎక్కించుకొని ఇంటికి వెళుతుండగా లారీ ఢీకొని ఇరువురు మరణించారు.

పారిపోవడానికి ప్రయత్నించే లారీ డ్రయివరును గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ జగన్నాథం దర్యాప్తుచేస్తున్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12— విశాఖపట్టణం రేవు ధర్మకర్తల సంఘం సభ్యుడుగా శ్రీ పట్టాభిరామయ్య నియుక్తులయ్యారు. బొంబాయిలోని ఇండియన్ నేషనల్ షిప్ ఓనర్స్ అసోసియేషన్‌కు ఆయన ఈ బోర్డులో ప్రాతినిధ్యం వహిస్తారు.

కడప జిల్లాలో సాగుభూమి గణనీయంగా పెరుగుదల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, సెప్టెంబర్ 12— కడప జిల్లాలో వాతావరణ పరిస్థితులు గురించి ఇటీవల జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎన్. సంజీవరెడ్డి పత్రికలవారికి వివరిస్తూ గత జూన్ ఒకటవ తేదీ నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు 2434.8 మిల్లీమీటర్ల వర్షం పడినట్టు చెప్పారు.

జొన్న, కొర్ర, అరిక, వేరుశనగ, ప్రత్తి వంటి ఖరీఫ్ పంటలకు సంబంధించిన వ్యవసాయ కార్యక్రమాలు ఆశాజనకంగా వున్నట్టు ఆయన చెప్పారు.

జమ్మలమడుగు, పులివెందుల తాలూకాలు మినహా మిగతా అన్ని తాలూకాలలోను వరినాట్లు ముమ్మరంగా జరుగుతున్నట్టు శ్రీ సంజీవరెడ్డి వెల్లడించారు.

మాగాణి పంటలకు సంబంధించినంత వరకు ఖరీఫ్ పంటక్రింద 1,40,565 ఎకరాలలో నాట్లు పడినాయని, కడచిన ఏడాది 64,182 ఎకరాలలో మాత్రమే నాట్లు పడినాయని ఆయన వివరించారు. కడచిన ఏడాది 4,14,136 ఎకరాలలో మెట్టప్రదేశాలు సేయగా ఈ ఏడాది 7,67,678 ఎకరాలలో పైర్లు వేసినట్టు కలెక్టర్ వివరించారు.

మాగాణి, మెట్టసాగు మొత్తం ఈఏడాది 908 వేల 248 ఎకరాలలో, కడచిన ఏడాది ఇది 478 వేల 818 ఎకరాలు మాత్రమేనని జిల్లాకలెక్టర్ చెప్పారు.

జిల్లాలో ఇరిగేషన్ పనులు గురించి ప్రస్తావిస్తూ ఆయకట్టులో ఎక్కువ ప్రాంతం మైనర్ ఇరిగేషన్ టాంకులకు పుష్కలంగా నీరుగలదని. మంచినీటి గురించి ఆందోళన చెందవలసిన అవసరంలేదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

కడపలో గురుపూజ

పలువురు ఉపాధ్యాయులకు సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, సెప్టెంబర్ 12— ఉపాధ్యాయ దినోత్సవాల సందర్భంలో ఇటీవల ఇక్కడ వివేకానంద ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ శ్రీ పి.ఎన్. సంజీవరెడ్డి అధ్యక్షతన గురుపూజ జరిగింది.

ఉపాధ్యాయుల సమస్యల గురించి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పాలనావ్యవస్థగు శ్రద్ధగైకొనగలదని శ్రీ సంజీవరెడ్డి హామీనిచ్చారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ అర్. సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ దేశ పునర్నిర్మాణానికి ఉపాధ్యాయులు గట్టి కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

ఈ సభలో పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు, శ్రీ పి. భుజంగరావు, శ్రీ వి. విజయరామరాజు, డాక్టరు ఎం. కృష్ణమూర్తిరావు ప్రభృతులు ప్రసంగించారు.

సభా ప్రారంభంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. సత్యనారాయణ స్వాగతం చెప్పారు.

పలువురు రిటైర్డు టీచర్లకు ఈసందర్భంగా గురుపూజ చేశారు.

కడప జిల్లాలో 335 గామాలలో నూరు శాతం పన్నుల వసూళ్ళు

కడప, సెప్టెంబరు 12— కడప జిల్లాలోని 646 పంచాయతీలలో 335 పంచాయతీలు నూరుశాతం పన్నులను వసూలు చేసినట్టు జిల్లా కలెక్టరు శ్రీ పి.ఎన్. సంజీవరెడ్డి మొన్న ఇక్కడ చెప్పారు.

నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేసిన విల్లు కలెక్టర్లకు ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వగలమని కూడా ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో ఇంకా వర్ణ విచక్షణ పాటింపు

దొండపాడు, రుద్రంగి గ్రామాల హరిజనుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరునగరు, సెప్టెంబరు 12— నల్లగొండజిల్లా హుజూరునగరు తాలూకా దొండపాడులో హరిజనులకు హోటళ్ళలో, పాఠశాలలో ప్రవేశానుమతి ఇవ్వడం లేదని తెలియవచ్చినది.

దొండపాడుకు చెందిన రెండు హోటళ్ళలోకి స్థానిక హరిజన పిల్లలు— కళాశాలలో చదివే విద్యార్థులు — టిఫిన్ తినడానికి, టీ త్రాగడానికి వెళ్ళగా "హరిజనులకు మా హోటళ్ళలో స్థానం లేదు" అని ఆ హోటళ్ళ మేనేజర్లు మెడబెట్టి వారిని గెంటివేశారట.

అదే గ్రామంలోవున్న ఒక ప్రయివేటు కాన్వెంట్‌లో హరిజనులు తమ పిల్లలను చేర్పించడానికి వెళ్ళినప్పుడు కూడా హరిజనులనే పేదలో వారికి అనుమతిని నిరాకరించారని తెలియవచ్చినది.

నలుగురి అరెస్టు

ఈ సందర్భంగా దొండపాడు హోటల్ యాజమాని బాలయ్య, సాయమ్మ, సుందరరావు, మెర్రపెల్లి రామస్వామి అనే మొత్తం నలుగురిని అస్పృశ్యతా నివారణ చట్టం కింద హుజూరునగరు పోలీసులు అరెస్టుచేసి, కోర్టుకు హాజరుపరచారని పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ వి. తిరుపతిరెడ్డి తెలియచేశారని "ఆంధ్రజ్యోతి" సూర్యాపేట విలేకరి వ్రాశారు.

రుద్రంగి గ్రామంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, సెప్టెంబరు 12— కరీంనగరం జిల్లా రుద్రంగి గ్రామంలో అసహ్యకరమైన అస్పృశ్యతను పాటిస్తున్న సంఘటన తెలియవచ్చినది.

ఇటీవల ప్రధాని 20 సూత్రాల ఎత్తకం అమలు గురించి రుద్రంగిలో సదస్సు జరిగినది. పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. సత్యనారాయణరావు సదస్సును ప్రారంభిస్తూ ప్రధాని ప్రకటించిన కార్యక్రమం వల్ల హరిజనులకు, గిరిజనులకు, బలహీన వర్గాల వారికి పెద్ద ప్రయోజనాలు చేకూరగలవని వివరిస్తుండగా మధ్యలో హరిజన వ్యక్తి లేచి నిలచి "పైన పెద్దలు ఎన్ని చేస్తున్నా, మా గతి ఇంతే" అని నిరాశను వెలిబుచ్చారు.

తమ హరిజన కుటుంబాల వారికి ఆ గ్రామంలోని హోటళ్ళలో డబ్బు లిచ్చినా టీ కూడా ఇవ్వరని, కొన్ని హోటళ్ళలో తమకు ప్రత్యేకంగా వేరే గ్లాసులను ఇచ్చి టీ త్రాగిన తరువాత తమతోనే ఆ గ్లాసులను కడిగిస్తున్నారని ఆ వ్యక్తి తెలిపాడు. ఆ వ్యక్తి ఆ గ్రామ పంచాయతీ సభ్యుడని కూడా తెలిసినది.

తమ బోటివారికి అధికారులు సహాయపడరని కూడా అతను నిరాశను వ్యక్తం చేశాడు.

శాసనసభ్యులు శ్రీ జి. భూపతి కల్పించుకొని, కాలం మారిపోయినదని, ఏ వ్యక్తికి అయినా అన్యాయం జరగరాదని, ఈ విషయంలో వెంటనే అధికారులు జోక్యం కల్పించుకొని అన్యాయాన్ని అరికట్టవలెనని, లేకుంటే అట్టి అధికారులమీద చర్యతీసికోవలసి వుంటుందని గట్టిగా హెచ్చరించి, ఈ విషయంలో సత్వర చర్యలను తీసికొని, దోషులను శిక్షించగలమని హరిజనులకు హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయుల సంఘం

విజయపురి, సెప్టెంబరు 12— ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్సు యూనియన్ నాగార్జునసాగరు సెక్టారు ఎన్నికలు శ్రీ ఏ. కృపాశంకర్ పర్యవేక్షణలో ఇటీవల జరిగాయి. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు :

అధ్యక్షులు : శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, కార్యదర్శి: శ్రీ సి.వి.రామయ్య.

అగ్నేయ రైల్వేలో ఉద్యోగుల నిర్బంధ ఉద్యోగ విరమణ

పరిశీలన జరుగుతున్నదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 12— అగ్నేయ రైల్వేలో కొంతమంది ఉద్యోగులను రిటైర్ చేయించే విషయమై పరిశీలన ప్రారంభమైనదని అగ్నేయ రైల్వే వర్గాలద్వారా తెలియవచ్చింది.

అవినీతిపరులు, అసమర్థులైన ఉద్యోగుల ఏరివేత కార్యక్రమంలో ఎవరిని రిటైర్ చేయించనున్నదీ ఆ వర్గాలవారు చెప్పలేదు.

అత్యయిక పరిస్థితి ప్రకటించిన తరువాత అగ్నేయ రైల్వేలో 47 మంది ఉద్యోగులను వివిధ ఆరోపణలపై తొలగించారని, రైల్వే భద్రతాదళంలో కానిస్టేబిల్ నుంచి అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌వరకు మొత్తం 22 మందిని బర్తరఫ్ చేశారని కూడా ఆ వర్గాలవారు తెలియజేశారు.

గోదావరి ఎక్స్‌ప్రెస్‌కు డీసెల్ ఇంజన్

గోదావరి ఎక్స్‌ప్రెస్‌కు డీసెల్ ఇంజన్ వేసే నిర్ణయాన్ని నెల రోజుల పాటు పొడిగించినట్టు తెలుస్తున్నది. ఇంతకుముందు ఈ ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబరు ఒకటవతేదీనుంచి డీసెల్ ఇంజన్‌తో నడపాలని నిర్ణయించారు. అయితే తత్ప్రతిపాదనను ఇప్పుడు నవంబరు ఒకటవ తేదీకి వాయిదా వేశారు.

"క్రమశిక్షణతో వ్యవహరించండి"

రైల్వే ఉద్యోగులకు శ్రీ పెండేకంటి హితవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, సెప్టెంబరు 12— ఉద్యోగులు సమైక్యంగావుండి, తమ న్యాయమైన కోర్కెల సాధనకు కృషిచేయాలని, క్రమశిక్షణతో వ్యవహరించాలని దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య రైల్వే కార్మికులకు హితవు చెప్పారు.

రైల్వేలలో 16 లక్షల మంది ఉద్యోగులు వున్నారని, వారిపై ఆధారపడిన వారు 80 లక్షల మంది వున్నారని. వారి సంక్షేమంకోసం కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

ఈసభలో శ్రీయుతులుమాదన్న, వై. వి. సుబ్బయ్యనాయుడు, ఎన్.రామలింగయ్య, పాలాది రామయ్య, యు. గిద్దయ్య ప్రభృతులు ప్రసంగించారు. డివిజనల్ కార్యదర్శి శ్రీ వై. ఎన్. శాస్త్రి సంఘం పెరుగుదల గురించి వివరించారు.

సభ ప్రారంభంలో కర్నూలు బ్రాంచి కార్యదర్శి శ్రీ జగన్నాథరావు స్వాగతం చెప్పారు.

శ్రీ వి. ఎల్. నరసింహారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

660 మందికి విదేశాలలో ఏటా ఉన్నత విద్యావకాశాలు

రోటరీసంస్థ కల్పిస్తున్నట్టువరంగల్లుసభలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, సెప్టెంబరు 12— పట్టణ రోటరీక్లబ్బు, రోటరాక్ట్ క్లబ్బు సంయుక్త సమావేశం ఇటీవల స్థానిక ఆకారపు తోటలో జరిగినది. రోటరీక్లబ్బు అధ్యక్షులు శ్రీ రాజా స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ గోవర్ధన్ రోటరీ కార్యకలాపాలను వివరించారు.

రోటరీ డిస్ట్రిక్ట్ పాస్ట్ గవర్నర్ శ్రీ పట్టమాని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ ఫౌండేషన్ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలనుంచి ఏటా 660 మంది విద్యార్థులను విదేశాలలో సంవత్సరంపాటు వారు ఉన్నతవిద్య నభ్యసించడానికి పంపిన అన్ని ఏర్పాట్లను, ప్రయాణ, వసతి, విద్యా సౌకర్యాలను మొత్తంగా సమకూరుస్తున్నదని, ఈ పథకంగా ప్రతి విద్యార్థికి 50 నుంచి 60 వేల రూపాయలవరకు ఖర్చు చేస్తున్నదని వివరించారు.

రోటరాక్ట్ క్లబ్బు అధ్యక్షులు శ్రీ విజయ్‌జీ కరన్ ఉపన్యసిస్తూ, 'రోటరాక్ట్ చారిటీ క్లినిక్'ను త్వరలోనే పట్టణంలో ప్రారంభించనున్నట్టు వెల్లడిస్తూ, ఇందుకు ఉదారంగా విరాళాలివ్వవలసినదిగా కోరారు.

స్థానిక దారికల జూనియరు కాలేజీకి శ్రీ ఉమామహేశ్వరరావు ద్వారా రెండు మైక్రోస్కోప్‌లను అందచేశారు.

ముఖ్యఅతిథి శ్రీఉమామహేశ్వరరావును లొంబత శ్రీ నరసింహమూర్తి పరిచయం చేశారు.

రోటరీ క్లబ్బు వారు ఇటీవల నిర్వహించిన కార్డు, స్కూటర్ల డ్రైవింగ్ కాంపిటిషన్ గురించి శ్రీ భాస్కర్ వివరించారు. శ్రీ జి.కె. రాజన్ కార్డు, శ్రీ దిలీప్ షా స్కూటర్ల పోటీలలో ప్రథములుగా రాగా, విజేతలు అందరికీ ముఖ్య అతిథి బహుమతి ప్రదానం చేశారు.

శ్రీరాధాకృష్ణ, శ్రీ భగవాన్‌దాస్ పరిశీలకులుగా ప్రసంగించిన పిదప శ్రీ విశ్వనాథ్ వందన సమర్పణలో సభ జయప్రదంగా ముగిసినది.

మార్కాపురంలో హెడ్ పోస్టాఫీసు ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, సెప్టెంబరు 12 — ప్రకాశంజిల్లా మార్కాపురంలో హెడ్ పోస్టాఫీసుకు ఇటీవల పార్లమెంటుసభ్యులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య ప్రారంభోత్సవం చేశారు.

పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీభాస్కరరావు స్వాగతం పలికారు. సభకు పోస్టుమాస్టరు జనరల్ శ్రీ రాఘవాచారి అధ్యక్షత వహించారు.

పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కృష్ణారావు వందన సమర్పణలో సభ ముగిసినది.

ఫ్రాన్సు, ఇరాక్‌ల మధ్య అణు పరిశోధన రంగంలో సహకారం నిమిత్తం గురువారంనాడు ఒక ఒప్పందంపై సంతకాలు జరిగినట్టు పారిస్ వార్త.

ఒంగోలులో టీచర్లకు సన్మానాలు

"గురుపూజ" సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 12— ఇటీవల ఒంగోలు పట్టణంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుపూజా కార్యక్రమం స్థానిక మునిసిపల్ ఉన్నత పాఠశాలలో ఏకాశ వందనంతో ప్రారంభమయ్యాయి. ఒంగోలు సమితి ప్రెసిడెంటు శ్రీ కేళ వరపు రామలింగారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

జిల్లా విద్యాశాఖాధికారి కుమారి టి. జె. సజనీయేల్, డాక్టరు ఆర్. ప్రసాద్, పాఠశాల గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ పి. శ్రీరామమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. సుదర్శనం, శ్రీ జె.పి. రామమోహనరావు మాట్లాడారు.

పాఠశాలలో పనిచేస్తున్న 36 మంది ఉపాధ్యాయులను ఆ పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి సన్మానించారు.

శ్రీ సుదర్శనం కందుకూరు తాలూకా మానవరానికి చెందిన పదవీ విరమణ చేసిన పండితులు శ్రీ నాగేశ్వరశర్మకు సన్మానం చేశారు.

స్థానిక పి. బి. ఎం. జూనియరు కాలేజీలో జిల్లా కలెక్టరు శ్రీ కె. స్వామినాథన్ అధ్యక్షతన గురుపూజ కార్యక్రమం ఘనంగా జరిగినది. అడిషనల్ సబార్డినేట్ జడ్జి శ్రీ ఇ. ఎల్. కగీరధరావు ప్రసంగించారు.

పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు శ్రీ మట్టా రామయ్య, శ్రీమతి పి. అప్పమ్మ, శ్

విపణివీథి

వెండి, బంగారం ధరలు

బొంబాయి, సెప్టెంబరు 12—

బంగారం స్టాండర్డ్	541-00
వెండి (.999)	1243-00
(.916)	1234-00

మద్రాసు, సెప్టెంబరు 12—

బంగారంస్టాండర్డు పదిగ్రాములు	555-00
వెండి కిలో	1260-00
పది గ్రాములు	12-70

బెల్లం

తునిలో ఒకటవరకం	258-10
మూడవరకం	213-60

ధాన్యం

విజయవాడ, సెప్టెంబరు 12—

నెంబర్లు	124-00
అక్కుళ్ళు	108-00
బియ్యం నెంబర్లు	215-00
అక్కుళ్ళు	175-00

బందరు, సెప్టెంబరు 12—

మసూరి ధాన్యం	120-00
అక్కుళ్ళు ధాన్యం	105-00

అపరాలు

మినుములు క్వింటాల్	250-00
సెనగలు	205-00
పెసలు	160-00
కందులు	160-00
ధనియాలు	350-00



నిర్యాణము

నా తండ్రిగారైన శ్రీ పుణుకొల్లు వెంకటేశ్వరరావుగారు కృష్ణలంక, విజయవాడ-2, దిన 9-9-75వ తేదీస్థిరవారం రాత్రి గం. 11-45ని. లకు స్వర్గస్థులైనారు. తేదీ 15-9-75సోమవారం పెద్దకర్మ కృష్ణలంకలో నా స్వగృహమందు జరుగునని తెలియపర్చబడినది. ఇట్లు,

కుమారుడు : రామకుటుంబరావు, మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు.

భీమడోలు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ

కావలెను

సెంట్రిఫ్యూగల్ * సెంట్రిఫ్యూగల్ మేట్ హెూపర్ అటెండెంట్స్ * కేన్ కారియర్ డ్రైవర్ * బ్యాగస్సీ ఎలివేటర్ అండ్ క్యారియర్ అటెండెంట్ * టర్బయిన్ అటెండెంట్స్ * స్విచ్ బోర్డు అండ్ మోటార్ అటెండెంట్స్ * జ్యూస్ సూపర్‌వైజర్లు, జ్యూస్ హీటర్ వర్కర్స్/జ్యూస్ వెయింగ్ వర్కర్స్ పాన్‌మెన్ * క్రిష్టలైజర్ వర్కర్ * మిల్ జ్యూస్ పంప్ అటెండెంట్స్ అండ్ ఫీడ్ వాటర్ పంప్ అటెండెంట్స్ * ఆయిల్ మెన్ * వెల్డర్స్ * బ్లాక్‌స్మిత్ * హామర్‌మన్ * మెషినిస్ట్ (టర్నర్-కమ్-మెషినిస్ట్) * కార్పెంటర్(కార్పెంటర్-కమ్-పాటర్న్ మేకర్)

ఈ వృత్తులలో అనుభవం గలవారు మాత్రమే దరఖాస్తులు పంపవలెను.

పేరు, వయసు, అర్హతలు, అనుభవము, ప్రస్తుత వేతనము, కోరుతున్న వేతనము, ఇతర షరతులు, నిబంధనలతో గల దరఖాస్తులు క్రింది అంతకముదారునికి 25-9-1975 తేదీలోగా అందవలెను.

మేనేజింగ్ డైరెక్టర్,

భీమడోలు-534425 } ది వెస్ట్ గోదావరి కోఆపరేటివ్
తేది 10—9—1975 } షుగర్స్ లిమిటెడ్.

ఆకాశవాణి

ఆదివారం, సెప్టెంబరు 14

విజయవాడ

ఉ॥ 7-30. చెపటలు. 8-20 బొమ్మరిల్లు— "పొట్టివాడు-గట్టివాడు సీరియల్ నాటిక, 1 వ భాగం. 9-10 మహేంద్ర వాడ దాసనాత్మ, గాత్రం. ఎస్. నిహెచ్. కృష్ణమూర్తులు: వయొలిన్, ఎమ్ రాధాకృష్ణమూర్తి: మృదంగం. మ॥ 12-00 వ్యాసపీఠం. 3-00 'అలు' (ఇ) నాటకం సమర్పణ: చైతన్యభారతి విశాఖపట్నం. సా॥ 6-30 యువవాణి. 7-00 రసమాధురి. 7-15 పంటపీపలు. 7-45 పురాణకాలక్షేపం. 8-05 'సీతావతిగారి సంసారం' సీరియల్ రూపకం. 8-30 "భక్తరామదాసు" కూచి వీరభద్రశర్మచే కథాకాలక్షేపం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-15 "అమరవాణి" 8-20 టి.టి. సీత: గాత్రం. మ॥ 2-10 బాలవినోదం "భద్రతిక్కన" సీరియల్ నాటిక 2 వ భాగం రచన: లీ లా వతి. సా॥ 5-30 బంగారీబాయి: గాత్రం. నందకుమార్: తబ్లా. 7-50 "మధ్యతరగతి కుటుంబాల్లో కట్నాల సమస్య" పై. పద్మావతి ప్రసంగం. 8-00 వాద్యగోష్ఠి. 8-45 లలిత సంగీతం. ఇందిరా రంగారావు.

హైదరాబాద్—బి

యువవాణి: ఉ॥ 7-05 కర్ణాటక సంగీతం. 7-05 మరోప్రపంచం నాటిక 2 వ భాగం సమర్పణ: శివనంది కళాబృందం వారం వారం.

విశాఖపట్టణం

సా॥ 5-30 గిరిజనుల కార్యక్రమం. 8-00 రా॥ ఎస్. వి. ఆర్. కృష్ణమాచార్యుల స్వీయకవిత.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు చదవ)

కడప

సా॥ 5-30 'వెన్నెలరేయి' సినిమా పాటలతో కూర్చిన రూపకం సమర్పణ అరవీటి శ్రీనివాసులు.

వందమంది డాక్టర్లు గ్రామాలలో పనిచేసే పథకం

హైదరాబాద్, సెప్టెంబర్ 12— చాలినన్ని వైద్యసౌకర్యాలు లేని గ్రామాలలో ఒక వందమంది డాక్టర్లు (అల్లోపతి) ఒక సంవత్సరం పనిచేసే పథకాన్ని ప్రయోగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంమంజూరు చేసింది. గౌరవ వేతనం పద్ధతిలో ఈ డాక్టర్లు పనిచేస్తారని అధికార ప్రకటనలో వున్నది.

తూర్పు రాష్ట్రాలకు అణు విద్యుత్కేంద్రం అవసరం లేదని నిపుణుల సిఫారసు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12— అయిదవ ప్రణాళికా కాలంలో కూడా తూర్పు రాష్ట్రాలలో అణు విద్యుత్కేంద్రాన్ని స్థాపించవలసిన అవసరం లేదని నాల్గవ ప్రణాళికారచనకు లోగడ ప్లానింగ్ కమిషన్ నియమించిన పరిశీలక బృందం అప్పుడే సూచించిందని నిన్న లోక్‌సభ కు వ్యవహారాలకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘం సమావేశంలో వెల్లడైనది.

మనికలో ప్రజలకు ఇష్టమైన ఫ్రెండ్స్ టియస్సీ, సియస్సీ ట్రూత్ బ్రాండ్ చెప్పులకు ఫ్రెండ్ మాకంపెనీకి దయచేయండి.

గోక్కోవాలని అనిపిస్తోందా...???

దురదను నిర్మూలించే



దురదనాశక ఆయింట్‌మెంటు వాడండి

దురద మరియు చర్మరోగాల నుండి వెంటనే ఉపశమనం కల్గిస్తుంది. డాక్టర్లు ఎల్లప్పుడూ సిఫారసు చేసే నంబరు1 తామ్మలేపన్.

10 మరియు 25 గ్రా. ట్యూబు ప్యాకింగులలో వారాళంగా లభిస్తోంది.

జండు ఉత్పాదన

3 BROTHERS TEL

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor: Nandury Ramamohana Rao.

6 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1985

జారీ విలువ రూ. 99.00 శాతం

1975 సెప్టెంబరు 15న ప్రారంభమవుతుంది.

సుమారు రు. 21.75 కోట్ల మొత్తం వసూలు కాగానే నోటీసు లేకుండానే ఋణ నేకరణ నిలిపివేయబడుతుంది. ఎట్టి పరిస్థితిలోను 1975 సెప్టెంబరు 19న పనివేళల ముగింపు సమయాన్ని మించి ఋణ సేకరణ జరగదు.

దిగువ పేర్కొన్న కార్యాలయాలలో ఋణ సేకరణకు దరఖాస్తులు స్వీకరించబడుతాయి :

(ఎ) అహ్మదాబాదు, బెంగుళూరు, బొంబాయి, (పోర్ట్ షరియు బైకుల్లా.) కలకత్తా, హైదరాబాదు. (సైఫాబాదు, సచివాలయం రోడ్డు నెం. 6-1-56 అనుబంధ భవనం.) కాన్పూరు. మద్రాసు, నాగపూర్, న్యూఢిల్లీ, పాట్నాలలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయాలు.

(బి) జైపూర్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్, మరియు జైపూర్ బ్రాంచి.

(సి) హైదరాబాదు మినహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ట్రెజరీ వసులను నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు బ్రాంచీలు.

(డి) (సి) అంశంలో పేర్కొన్న బ్యాంకులు లేని చోట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పైన పేర్కొన్న కార్యాలయాలు లేక బ్రాంచీలు నుండి పూర్తి వివరాలను పొందవచ్చు.





తెలుగుచిత్రచరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభించిన శ్రీరామచిత్ర

51 వారాలు సంక్రాంతి పండుగ

కలర్ మనకలర్

హైదరాబాదులో తెలుగువారేకాక అన్నిభాషలవారూ అన్నితరగతులవారూ సకుటుంబంగా వచ్చి పదే పదే చూస్తున్న అత్యద్భుత చిత్రం

పైగా తసూలుచేసింది

వసూలుచేసింది. రిజిమంత్రికి కేనూరు

పట్నాల్లో థియేటర్‌కి 1,60,000 పైగా వసూళ్లు చేసినది. భీమవరం వంటి వూళ్లలో లక్షకు పైగా వసూలుచేసింది

వసూలుచేసి ఈనాటికి అత్యధికం రికార్డు సృష్టించింది

తరచుచూసి వారికి ముత్యాలముగ్గు చూడడం తప్పనిసరి నియమం అయింది. ఇలా అదృష్టం పొందిన చిత్రం ఇదొక్కటే!

ANNAPURNA